



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక
CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 156 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 గురువారం 04 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




# పాలమూరును ఎండబెట్టిన కెసిఆర్



- ఎంపిగా గెలిపించినా పట్టించుకోని నేత
- తెలంగాణ వస్తే అభివృద్ధి జరుగుతుందని మోసపోయాం
- గ్రీన్ ఛానల్ ద్వారా ప్రజెక్టులకు నిధులు మంజూరు
- మూసాపేట కార్నింగ్కంపెనీలో రెండో యూనిట్ ప్రారంభం
- అవకాశాలను అంది పుచ్చుకోవాలని సిఎం రేవంత్ పిలుపు

**మహబూబ్ నగర్,సెప్టెంబర్3(సమయజ్యోతి):**

ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే కూలీలని తెలిపారు. అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివృద్ధి జరుగుతుందని భావించామని చెప్పుకొచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముసాపేట మండలం వేముల కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..అప్పట్లో పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక ఏ కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు. ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పట్లో దివంగత నేత ఇందిరా గాంధీ ఎస్సీ,ఎస్టీలకు భూములు అసైన్ చేసిందని పేర్కొన్నారు. ఇపుడు చదువుకుంటేనే తలరాత మారుతుందని స్పష్టం చేశారు. మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు.పాలమూరు జిల్లా ఒకనాడు వలసలకు మారుపేరు అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మూసపేటలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. పాలమూరు బిడ్డల భాగస్వామ్యం లేకుండా ఏ ప్రాజెక్టు నిర్మాణం జరగలేదని పేర్కొన్నారు.

మిగతా 2 లో



# నా ఆరోగ్యం బాగానే ఉంది..

## పుకార్లను నమ్మకండి..

## మీడియా ముందు ప్రత్యక్షమైన ట్రంప్


**న్యూయార్క్,సెప్టెంబర్3(సమయజ్యోతి):**

ట్రంప్ ఆరోగ్యంగా లేరంటూ అమెరికా అధ్యక్షుడు అనారోగ్యంగా ఉన్నారని సోషల్‌మీడియాలో ఇటీవల రకరకాల ప్రచారాలు జరిగాయి. కొద్దిరోజులుగా ట్రంప్ బహిరంగంగా కనిపించకుండా ఉండటంతో తీవ్ర సందేహాలు, అనుమానాలు వ్యక్తమయ్యాయయి. పైగా ఆయన కుడిచేతిపై గాయాలతో కనిపించడం ఈ అనుమానాలను మరింత పెంచింది. వీటన్నింటిపై తాజాగా ట్రంప్ స్పందించారు.

మిగతా 2 లో

# 6న హైదరాబాద్ గణేశ్ నిమజ్జనం

## హాజరవుతున్న హోంమంత్రి అమిత్ షా



**హైదరాబాద్,సెప్టెంబర్3(సమయజ్యోతి):**

హైదరాబాద్‌లో నిర్వహించే గణేశ్ నిమజ్జనంలో పాల్గొనేందుకు ఈ నెల 6న కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా రానున్నారు. మోజంజాహి మార్కెట్ వద్ద గణేశ్ విగ్రహాలకు స్వాగతం పలికి ప్రసంగిస్తారు. ఆరోజు మధ్యాహ్నం 1:10కి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఐటీసీ కాకతీయకు చేరుకుంటారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు బీజేపీ ముఖ్య నేతలతో భేటీ-కానున్నారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తంపై ఆరా తీయనున్నట్లు- పార్టీ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 3 నుంచి 3:30 వరకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి 46 ఏళ్ల ప్రయాణంపై ఐటీసీ కాకతీయలో ఏర్పాటు చేసే ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర హోంమంత్రి ప్రారంభించి.. కమిటీ- సభ్యులతో గ్రూప్ ఫోటో దిగనున్నారు. 3:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎస్ఎస్‌బీ 28వ బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌కి వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తారు. ఐటీసీ కాకతీయ నుంచి సాయంత్రం 4 గంటలకు మెజాంజాహీ మార్కెట్ వినాయక చౌక్‌కు చేరుకుని గణనాథులకు స్వాగతం పలకడంతో పాటు- గణేష్ శోభాయాత్రను ఉద్దేశించి ప్రసంగిస్తారని భాజపా వర్గాలు తెలిపాయి

# కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

## ప్రజలకు దమ్మిడీ మేలు చేసేది కాదు

## కాంగ్రెస్‌పై మరోమారు కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,సెప్టెంబర్3 (సమయజ్యోతి):**

కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు- 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపడం.. పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు- అని కేంద్రం చెప్పింది. అందులో కేసీఆర్ రాకంటే ముందు 72 వేల కోట్ల అప్పు ఉంది. ఆయన వచ్చిన తర్వాత 2 లక్షల 80 వేల కోట్ల అప్పు చేసిండు. ఇది మాత్రమే అప్పు అంటూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పింది. అయినా కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదు. ఒకడు ఆరు లక్షలు అంటడు.. ఇంకొకడు ఏడు లక్షలు అంటడు. ఇంకోడు ఎనిమిది లక్షలు.. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడు.. ఆధారం, ప్రామాణికం, పత్రం అడిగితే లేదంటరు. ఉపన్యాసాలు అదరగొట్టాలి.. మీడియా మేనేజ్‌మెంట్ చేసుకోవాలి.. ఇదే కాంగ్రెస్ నేతల పని. వారి మీదికి దృష్టికి రాకుండా.. డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు.

# రేపు కెటిఆర్‌కు కూడా ఇలాంటి గతే పడుతుంది

## బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునే కుట్రలు



- నన్ను బయటకు పంపేందుకు ఎప్పటినుంచో ప్లాన్‌లు
- కెసిఆర్ ఇది గుర్తించి ముందుకు సాగాలి
- గుంటనక్కలు హరీష్, సంతోష్‌ల పట్ల జాగ్రత్త
- రేవంత్‌తో కుమ్మక్కయిన హరీష్ రీవు
- మీడియా సమావేశంలో కవిత సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,సెప్టెంబర్3(సమయజ్యోతి):**

బిఆర్ఎస్‌ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్కల్లా చుట్టూ చేరిన హరీష్ రావు, సంతోష్ రావులతో జాగ్రత్త అంటూ కెసిఆర్ తనయ కవిత హెచ్చరించారు. అధికారంలో ఉండగా అడ్డగోలుగా సంపాదించుకున్న వీరు ఇప్పుడు మీకు కూడా ఎసరు పెట్టే పనిలో ఉన్నారు..తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. అన్నా రామన్నా నీవు కూడా వరితో జాగ్రత్త అంటూ హెచ్చరికలు చేశారు. నన్ను పార్టీ నుంచి బయటకు పంపడానికి కారణమైన వీరు మన కుటుంబం విచ్ఛిన్నం కావాలని పన్నాగం పన్నారని అన్నారు. బిఆర్ఎస్‌లోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారం చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు.

# కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

## ఫోన్ ట్యాపింగంంపై ఎందుకు అడగడం లేదు

## మీడియాతో మంత్రి బండి సంజయ్



**కరీంనగర్,సెప్టెంబర్3(సమయజ్యోతి):**

కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్టులు వచ్చాక కూడా కాలయాపన చేశారని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. మరి ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేస్తే ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం ముందుకు వచ్చిందన్నారు. కాళేశ్వరం, గొర్రెలు, బర్రెల కుంభకోణంపై చర్చ జరగాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ డిమాండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల కాలయాపన చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ ఎలా చేస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# పాలమూరును ఎండబెట్టిన కెసిఆర్

చదువు, నీళ్లు జిల్లా ప్రజలకు అందుబాటు-లో లేక వలసలు పోయారు. కృష్ణా జలాలు పక్క నుంచి వెళ్తున్నా తాగు, సాగు నీటి సమస్యలు ఉన్నాయి. సమస్య పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేయలేదు. తెలంగాణ ఉద్యమంలో పాలమూరు జిల్లా అండగా నిలిచింది. కెసిఆర్ మహబూబ్‌నగర్ ఎంపిగా గెలిపించారని సిఎం అన్నారు.కెసిఆర్‌ను ఎంపిగా గెలిపించినా తమ ప్రాంతానికి సముచిత న్యాయం జరగలేదని సిఎం రేవంత్ మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో పలు ప్రాజెక్టులు సంపూర్ణంగా పూర్తి కాలేదు. పేరుకే పాలమూరు వర్సిటీ- అయినా.. పిజి కాలేజీగానే మిగిలింది. చదువు, ఉపాధి, నీటిపారుదలలో జిల్లాను అభివృద్ధి చేసుకోవాలి. ప్రణాళికలు రచించుకోకపోతే జిల్లాకు శాశ్వతంగా అన్యాయం జరుగుతుంది. జిల్లాకు ట్రిపుల్ ఐటీని మంజూరు చేసుకున్నాం. 14 అసెంబ్లీ స్థానాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు-చేస్తున్నాం. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఇవ్వడానికి జిల్లా వేదిక కాబోతోందని సిఎం స్పష్టం చేశారు.కొడంగల్, నారాయణపేటకు ఎత్తిపోతల పథకం తెస్తే.. ఫిర్యాదు చేస్తున్నారుని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అక్కడ భూసేకరణ కోసం వెళ్తే.. రైతులు కొడంగల్లో ఇచ్చినట్లు- రూ. 20 లక్షలు డిమాండ్ చేస్తున్నారని వివరించారు. కొడంగల్ పరిస్థితి వేరు.. నారాయణపేట పరిస్థితి వేరు అని స్పష్టం చేశారు. నారాయణ పేట వారికి కావాలంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ఇక్కడ భూసేకరణ కోసం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్షాలు.. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీడియా కూడా లేనిపోని వార్తలకు అపోహలకు తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైల్ ఉత్పత్తి చేపట్టేందుకు యత్నిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లకు స్థలాలను చూపించండని కోరారు. గతంలో మన పేదరికాన్ని చూపేందుకు పాలకులు టోనీ బ్లెయిర్‌ను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపుడు మన అభివృద్ధిని.. ప్రాజెక్టులను విద్యా సంస్థలను చూపించేందుకు వివిధ దేశాల నాయకులను పిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని రేవంత్ పేర్కొన్నారు. తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి ముద్ద పాలమూరుకు పెడతా అని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివృద్ధి కోసం ముందు ఉంటానని వివరించారు. ఈ సమావేశంలో సీఎం వెంట మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# రేపు కెటిఆర్‌కు కూడా ఇలాంటి గతే పడుతుంది

మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ను ఉద్దేశించి ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఈ సందర్భంగా కవిత ప్రకటించారు. పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన ఉన్నవాళ్ళు, వ్యక్తిగత లబ్ధి పొందాలనుకునే వాళ్లు మేం ముగ్గురం కలిసి ఉండకూడదని ఇలా కుట్రలు చేశారని కవిత ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మా కుటుంబం బాగుండొద్దు.. మేం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుంది. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదు. దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. నాన్నా.. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్న (కేటీ-ఆర్)కు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారని కవిత వ్యాఖ్యానించారు. అక్రమ కేసులు పెట్టి తిహార్ జైలులో ఐదున్నర నెలలు ఉండి వచ్చాక గతేడాది నవంబర్ 23 నుంచి ప్రజాక్షేత్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని కవిత తెలిపారు. గురుకులాలు, బీసీ రిజర్వేషన్లు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అందించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేశామన్నారు. తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చినపుడు గళమెత్తినట్లు- చెప్పారు. బనకచర్ల, భద్రాచలం సమీపంలోని ముంపు గ్రామాల అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించినట్లు- కవిత తెలిపారు. సీఎం సొంత జిల్లాలో భూనిర్వాసితులకు అండగా ఉన్నామని చెప్పారు. 47 నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని.. గులాబీ కండువాలతో అనేక ప్రజాసమస్యలపై మాట్లాడామన్నారు. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై భారత రాష్ట్ర సమితి పెద్దలు పునరాలోచన చేయాలన్నారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీసీల అంశంపై మాట్లాడుతుంటే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నట్లు- చిలువలు పలువలుగా ప్రచారం చేశారు. సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నానని చెప్పాను. దానిలో తప్పేముంది? నా తండ్రి కేసీఆర్ చిటికెన వేలు పట్టుకుని ఓనమాలు నేర్చుకున్నా. ఆయన స్ఫూర్తితోనే సామాజిక తెలంగాణ అని మాట్లాడా. స్వతంత్ర భారతంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన గొప్ప నాయకుడు కేసీఆర్. చెప్పింది చెప్పినట్లు- ఆయన చేశారు. ప్రతి కులాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు. అది సామాజిక తెలంగాణ కాదా? నేనేమైనా తప్పు మాట్లాడానా? సామాజిక తెలంగాణ భారత రాష్ట్ర సమితికి అవసరం లేదా? భౌగోళిక తెలంగాణ వస్తే సరిపోతుందా? బంగారు తెలంగాణ అంటే హరీశ్‌రావు, సంతోష్ ఇళ్లల్లో బంగారం ఉంటే అవుతుందా?సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుంటేనే బంగారు తెలంగాణ అవుతుందని అంటూ అనేక విషయాలన మీడియాముందుంచారు. తనపై ఎలా కుట్రలు సాగించారో సోదాహరణంగా వివరించారు. నేను రామన్నను గడ్డం పట్టుకొని, బుజ్జగించి అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్మెల్సీని.. నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి చెప్పా. మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే.. మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా.. నాకైతే అనుమానమే. హరీశ్‌రావు, సంతోష్ గురించి ఆలోచించాలని కేసీఆర్‌కు బిడ్డగా చెబుతున్నా. తెలంగాణ ఉద్యమంలో మొదటినుంచీ హరీశ్‌రావు లేరు. పార్టీ పెట్టిన 10 నెలల తర్వాత వచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు ఎప్పుడో లొంగిపోయారు. ఆయన్ను గమనించుకో రామన్న అంటూ హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారా? లేదా? చెప్పాలి. సంతోష్, హరీశ్‌రావు గ్యాంగ్‌లు భారత రాష్ట్ర సమితికి పట్టిన జలగలని కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. కాళేశ్వరంలో అవినీతికి హరీష్ రావే కారణమన్నారు. తుమ్మిడిహట్టి నుంచి మార్చిందే హరీష్ రావని అన్నారు. హరీష్ రావు మీద ఆరోపణలు వచ్చిన పాల సరఫరా, ఫామ్ హౌజ్ గురించి మరుసటి రోజే మాయం అయ్యాయని అన్నారు. ఆనో ట్రబుల్ షూటర్ కాదు...ట్రబుల్ క్రియేటర్ అని ఘాటు విమర్శలు చేశారు. మెగా కాంట్రాక్టర్‌తో పోచంపల్లి మోకిల్లాలో 750 కోట్ల విల్లా ప్రాజెక్టులు చేపట్టారని అన్నారు. ఇవన్‌ఈన గుర్తించి కుటుంబాన్ని విచ్ఛిన్నం చేస్తున్న ఈ ఇద్దరిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. పార్టీకి కూడా ఇదో హెచ్చరిక అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# నా ఆరోగ్యం బాగానే ఉంది..

తాజాగా ఓవల్ ఆఫీసులో మీడియా ముందుకొచ్చిన ఆయన.. వాటన్నింటినీ ఫేక్ న్యూస్ అని ఆయన కొట్టిపారేశారు. చాలా రోజుల తర్వాత మంగళవారం నాడు మీడియా ముందుకు వచ్చిన ట్రంప్‌ను కొంతమంది రిపోర్టర్లు ఆయన ఆరోగ్యంపై ప్రశ్నించారు. ' మీరు చనిపోయారని సోషల్‌మీడియాలో వార్తలు వచ్చాయి.' వాటి గురించి తెలుసా అని అడిగారు. దీనికి ట్రంప్ స్పందిస్తూ.. అవునా, నేను చనిపోయానని వార్తలు వస్తున్నాయా? నాకు తెలియదు అంటూ వ్యంగ్యంగా బదులిచ్చారు. అవన్నీ వట్టి పుకార్లే అని అని గుర్తించారుగా అని సమాధానం ఇచ్చారు. ఈ వీకెండ్‌లో చాలా ఆరోగ్యంగా ఉన్నానని, వర్జీనియా గోల్ఫ్ క్లబ్‌లో గోల్ఫ్ ఆడానని చెప్పారు. అంతేకాదు 'ట్రూత్' సోషల్‌లో శనివారం నుంచి సోమవారం వరకు 90కి పైగా పోస్టులు కూడా చేశానని వివరించారు. రెండు రోజుల పాటు- తాను ఎలాంటి మీటింగ్‌లు పెట్టలేదని.. అందుకే ఇలాంటి వదంతులు వచ్చాయని పేర్కొన్నారు. గత వారంలో చాలా ప్రెస్‌మీట్‌లు పెట్టాను.. అవన్నీ సక్సెస్ అయ్యాయి. ఆ తర్వాత రెండు రోజుల పాటు- మీటింగ్‌లు పెట్టకపోవడంతో.. ఏదో జరిగిందని అనుకున్నారని వివరించారు. ఇక గత అధ్యక్షుడు జో బైడెన్‌ను కూడా ఈ సందర్భంగా ట్రంప్ ప్రస్తావించారు. బైడెన్ అయితే నెలల తరబడి పబ్లిక్ మీటింగ్‌లు పెట్టకుండా ఉండేవాడని.. అయినా ఎవరూ ఆయన ఆరోగ్యం గురించి ఏమీ అనలేదని అన్నారు. కానీ ఆయన ఆరోగ్య పరిస్థితి అంత గొప్పగా ఏమీ లేదని చెప్పారు. డోనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై వైట్‌హౌస్ వైద్యులు ఇప్పటికే వివరణ ఇచ్చారు. ట్రంప్ చేతిపై కనిపిస్తున్న మచ్చకు ఆయన తీసుకుంటు-న్న ఆస్పిరిన్ మందే కారణమని తెలిపారు. హ్యాండ్‌షేక్ ఎక్కువగా ఇవ్వడం వల్ల ఆయనకు ఆ మచ్చలు వస్తాయని.. అవి మళ్లీ మాయమవుతాయని పేర్కొన్నారు. ఇక క్రానిక్ వీనస్ ఇన్‌సఫిషియన్సీ కారణంగా ఆయనకు కాళ్ల వాపులు వచ్చాయని చెప్పారు. అవన్నీ సర్దుకున్నాయని చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

## కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

కాళేశ్వరం, ఫార్ములా రేస్, విద్యుత్ అంశాల మీద సొల్లు పురాణం తప్ప ప్రజలకు పనికొచ్చే పని చేయలేదు అని కేటీ-ఆర్ నిప్పులు చెరిగారు.పంచాయతీ ఎన్నికలు అయినా, ఢిల్లీ ఎన్నికలు అయినా ఎగరాల్సింది గులాబీ జెండానే. కేసీఆర్ నాయకత్వంలో ముందుకు పోవాలి. చిన్నచిన్న సమస్యలు ఉంటాయి.. వాటిని పకక్కన పెట్టాలి. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి. ప్రజలు ఇవాళ కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటు-న్నారు ఎందుకంటే.. మన మధ్యన ఒక పెద్దాయన ఉంటే ఆయన విలువ తెలియదు. ఆయన ఆ పోజిషన్‌లో లేనప్పుడే తెలుస్తుంది. ఎప్పుడైనా చీకటిని చూస్తనే వెలుగు విలువ తెలుస్తుంది. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. ఇవాళ గాడిదులు ఎవరైతే ఉన్నారో వారిని చూసిన తర్వాత కేసీఆర్ విలువ ప్రస్ఫుటంగా తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని రైతులు బాధపడుతున్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదు.. చివరకు ఇనుము కూడా ఇవ్వరు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదు. ఇది దండుపాళ్యం బ్యాచ్.. బంగారం ఇచ్చే బ్యాచ్ అసలే కాదు. ఒక్కొక్క వర్గాన్ని చైతన్యవంతం చేసి.. గెలుపు దిశగా పయనించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా

### సస్పెండ్ చేయడంతో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్3(సమయజ్యోతి):

తను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన కారణంగా బీఆర్‌ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. పార్టీ అధినేత కేసీఆర్ తనపై సస్పెన్షన్ వేటు- వేయడంతో.. తన నిజాయితీని నిరూపించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు- ఆమె వివరించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు- చేసిన విలేకర్ల సమావేశంలో కవిత మాట్లాడారు. తన ఆత్మాభిమానం కాపాడుకునేందుకు తాను ఈ పదవికి, పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. తాను చేసిన వ్యాఖ్యల వల్ల ఏదో జరిగిపోయినట్లు- దుష్టచతుష్టయం ఏదో ప్రచారం చేస్తుందంటూ కవిత మండిపడ్డారు. తన విషయంలో రెండు గ్యాంగులు జరగనిది జరిగినట్లుగా ప్రచారం చేశారని మండిపడ్డారు. కేసీఆర్ వద్దకు వెళ్లితే.. తనను గన్‌మెన్లు అడ్డుకున్నట్లు రాయించారన్నారు. ఆరడుగుల బుల్లెట్ ఈ రోజు తనను గాయపరిచిందన్నారు. సంతోష్ రావు.. చేసిన పనులతో కేటీఆర్‌కు చెడ్డ పేరు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## నేను ప్రజల వెనకే ఉన్నా

### నేనెవరి వెనకా లేనన్న సిఎం రేవంత్

మహబూబ్ నగర్,సెప్టెంబర్3(సమయజ్యోతి):

భారత రాష్ట్ర సమితి నేతలను ప్రజలు తిరస్కరించారని, అలాంటి వారి వెనుక తాను ఎందుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వారి రాజకీయ లబ్ధి కోసం తనను వాడుకుంటానని అంటే ఎలా అని అన్నారు. బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు-చేసిన ఎమ్మెల్సీ కవిత.. హరీశ్‌రావు వెనుకాల రేవంత్‌రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ఆమె వ్యాఖ్యలపై సీఎం తాజాగా స్పందించారు. నేను కవిత వెనుకున్నానని కొందరు అంటు-న్నారు. హరీశ్‌రావు, సంతోష్ వెనుక ఉన్నానని మరికొందరు అంటున్నారు. నేను ఎవరి వెనుకా లేను. ఇప్పటికే ప్రజలు వాళ్లను తిరస్కరించారు. అలాంటి వారితో కలిసే సమయం నాకు లేదు. ప్రజల వెంట మాత్రమే ఉంటాను. మీ కుల, కుటుంబ పంచాయితీల మధ్య మమ్మల్ని తీసుకురావొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.ఒకప్పుడు జనతా పార్టీ చాలా ఫేమస్.. కాల గర్భంలో కలిసిపోయిందని గుర్తు చేశారు. ఏ పార్టీ, ఎవరు శాశ్వతం కాదుని హితవు పలికారు. పాపం ఎప్పుడూ ఊరికే పోదని నొక్కిచెప్పారు.




## మూడు నగదు బహుమతులను ప్రకటించిన సినీ నిర్మాత మహంకాళి శ్రీనివాసులు.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.



అమరచింతలోని వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమంలో భాగంగా వినాయకుడి ట్రాక్టర్లపై సందేశాత్మకమైన అలంకరణోత్సవాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు మొత్తం మూడు బహుమతులకు ఆర్థిక సహకారదాతగా ప్రముఖ సినీ నిర్మాత,చేనేత వ్యాపారస్తులు, అమరచింత ముద్దుబిడ్డ మంచి మనసున్న మానవతమూర్తి మహంకాళి శ్రీనివాసులు ముందుకు రావడం సంతోషకరమైన విషయం అమరచింత పట్టణ వినాయకుని నిమజ్జ నోత్సవంలో భాగంగా వినాయకుడి ట్రాక్టర్లపై సందేశాత్మకమైన అలంకర ణోత్సవాలకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందించడం జరుగుచున్నది.ఇట్టి మూడు బహుమతులకు ఆర్థిక సహకారదాతగా మహంకాళి శ్రీనివాసులు అందించడం జరిగినది.

**మొదటి బహుమతి - 8,000 రెండవ బహుమతి - 5,000**

**మూడవ బహుమతి - 2,000**

వారి కుటుంబంపై ఆ వినాయకుని యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నాం.
వినాయక నిమజ్జనోత్సవం కమిటీ అమరచింత
ఈ సందర్భంగా మహంకాళి శ్రీనివాసుల కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## కెసిఆర్ వదిలిన బాణం కవిత

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,సెప్టెంబర్3(సమయజ్యోతి):

కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతి సొమ్మును పంచుకొని ఇప్పుడు తిట్టుకుంటున్నారని టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత చెప్పిన విషయాలన్నీ వాస్తవమేనని, రాష్ట్రంలో పదేళ్లపాటు-యథేచ్ఛగా దోపిడీ జరిగిందన్నారు. పంపకాల్లో విభేదాలు వచ్చి ఇప్పుడు బయటపడుతున్నారు. వాళ్ల పార్టీ లేకుండా వారే చేసుకుంటున్నారు. కవిత ఇన్ని రోజులు బాణాన్ని కేటీఆర్ మీదకు ఎక్కుపెట్టారు. అకస్మాత్తుగా ఆ బాణాన్ని హరీశ్‌రావు మీదకు తిప్పారు. అమెరికా వెళ్లి వచ్చాక కవిత వైఖరిలో మార్పు కనిపించింది. కవిత..
కేసీఆర్ వదిలిన బాణమని నా సందేహం. కేసీఆర్ కుటుంబంలో ఇది కొత్త నాటకం అని అన్నారు.

## కాళేశ్వరం అవినీతిపై కావాలనే కాలయాపన

### ఫోన్ ట్యాపింగంంపై ఎందుకు అడగడం లేదు

### మీడియాతో మంత్రి బండి సంజయ్

కరీంనగర్,సెప్టెంబర్3(సమయజ్యోతి):

కాళేశ్వరం అవినీతిపై ఎన్డీఎస్‌ఏ, విజిలెన్స్ రిపోర్టులు వచ్చాక కూడా కాలయాపన చేశారని, ఇప్పుడు సీబీఐకి అప్పగిస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. మరి ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. కవిత భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేస్తే ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరం నుంచి దృష్టి మరల్చేందుకే కవిత అంశం ముందుకు వచ్చిందన్నారు. కాళేశ్వరం, గొర్రెలు, బర్రెల కుంభకోణంపై చర్చ జరగాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై సీబీఐ వేయాలని తొలుత డిమాండ్ చేసింది తామేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అయితే తమ డిమాండ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల కాలయాపన చేశారని మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా సీబీఐ విచారణ ఎలా చేస్తుందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కమిషన్ రిపోర్ట్ బీఆర్‌ఎస్ చేతిలో పెట్టి.. సీబీఐతో విచారణా అని ఆయన వ్యంగ్యంగా ప్రశ్నించారు. ఘోష్ కమిషన్ రిపోర్ట్ బీఆర్‌ఎస్‌కు ఇచ్చి.. దొంగ చేతికి సీఎం రేవంత్ రెడ్డి తాళాలు ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిందంటూ బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ గుర్తు చేశారు. కేసీఆర్ బిడ్డ రాజీనామా చేస్తే ఏమవుతుందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సందేహం వ్యక్తం చేశారు. కవితను సస్పెండ్ చేస్తే ఎం? చేయకపోతే ఎం? అంటూ అభిప్రాయపడ్డారు. పార్టీ అంతర్గత వ్యవహారాన్ని కావాలనే బయటకు తెచ్చారని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం అవినీతిని డైవర్ట్ చేయడానికే.. తెరపైకి కవిత అంశం తీసుకు వచ్చారని కేంద్ర మంత్రి సంజయ్ విశ్లేషించారు. కవిత ఎపిసోడ్‌తో తెలంగాణకు ఏమైనా లాభం ఉందా? అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### : డిఎం అండ్ హెచ్ఓ రాజశ్రీ

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో

జిల్లాలో వరుసగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరదముంపుకు గురైన ఆయా ప్రాంతాల ప్రజలు, సీజనల్ వ్యాధులకు గురికాకుండా పలు సూచనలు పాటించాలని జిల్లా వైద్యాధికారి రాజశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని స్వచ్ఛమైన నీరు సేవించాలని, వేడి పదార్థాలను భుజించాలని పేర్కొన్నారు. దోమల వ్యాప్తి నివారణ చర్యలు చేపట్టి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# సుభాష్ నగర్ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మున్సిపాలిటీ 9వ, వార్డు సుభాష్ నగర్ లోని వినాయక మండపంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి ఆయన సతీమణి సుజాత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో పాడిపంటలు బాగా పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



# బీ ఎస్ ఎన్ ఎల్ సిజీఎం ని కలిసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## మారుమూల గిరిజన ప్రాంతాల్లో టవర్లు ఏర్పాటు చేయాలి

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 03 బజార్ హత్నూర్

బోథ్ నియోజకవర్గంలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో నెట్వర్క్ సమస్యలపై మంగళ వారం నాడు హైదరాబాద్ లో గల బీ ఎస్ ఎన్ ఎల్ సిజిఎం ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలిశారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో గల మారుమూల గిరిజన ప్రాంతాల్లో నెట్వర్క్ లేక అవస్థలు పడుతున్నారని నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో నెట్వర్కులు లేని ప్రాంతాల్లో నూతన టవర్లు ఏర్పాటు చేయాలని మరియు నెట్వర్కులు ఉన్న గిరిజన ప్రాంతాల్లో టవర్లు సాంకేతిక లోపాల వల్ల నెట్వర్క్ సమస్యలు ఏర్పడుతున్నాయని మరియు కొన్ని టవర్లకు విద్యుత్తు సౌకర్యం లేకపోవడంపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిజిఎం సానుకూలంగా స్పందించి కచ్చితంగా నెట్వర్కు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు అని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు



# యువకుడి పుట్టిన రోజు రక్త దానం చేసిన స్నేహితులు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

ఆర్లీ టి గ్రామానికి చెందిన యువకుడు రోహిత్ పుట్టిన రోజు పురస్కరించి లింగంపల్లి శేషికాంత్ ఆధ్వర్యంలో పలువురు స్నేహితులు రక్తదానం చేశారు , పలువురు వీరిని అభినందించారు , ఈ సందర్భం లో వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ప్రాణ అపాయం ఉన్న వారికి అవసరం తీరుస్తుంది అని తెలిపారు



# శివయ్య చుట్టిన గంగమ్మ

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 03 బజార్ హత్నూర్

ఇచ్చోడ మండలంలోని సిరిచెల్మ గ్రామంలో ప్రాచీన మల్లికార్జున ఆలయం భారీగా కురుస్తున్న వర్షాలతో ఆలయం జలకళను సంతరించుకుంది మల్లికార్జున స్వామి గంగమ్మ తల్లి ఒడిలో చేరినట్లు గా ఆలయం దర్శనమిస్తోంది. భక్తులు స్వామిని దర్శించుకునేందుకు నిలువెత్తు నీటిలో నుంచి వెళ్లాల్సి వస్తోంది





# వినాయకునికి 108 రకాల నైవేద్యాల సమర్పణ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయకుని సన్నిధానంలో 108 రకాల నైవేద్యాలను ఆర్యవైశ్య సామాజిక మహిళలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సంతోష్, మాజీ అధ్యక్షుడు బిక్షపతి, సోమరాజు, సత్తయ్య, శ్రీనివాస్, సతీష్, దినేష్ పాల్గొన్నారు.

# క్రైస్తవ మైనార్టీ సమస్యల పరిష్కారానికి చర్యలు

## : క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్




క్రైస్తవ మైనార్టీ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. బుధవారం క్రైస్తవ సంక్షేమం పై ఆయన, కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తో కలిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో పాస్టర్ లతో సమావేశం నిర్వహించారు. క్రైస్తవ బరియల్ గ్రౌండ్స్ అభివృద్ధి, భూ కేటాయింపు, చర్చి నిర్మాణ అనుమతులు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, క్రైస్తవ మైనారిటీలకు కుల ధ్రువీకరణ పత్రాల పంపిణీ, పీఎం 15 పాయింట్ ప్రోగ్రాం పై చర్చించి పలు సూచనలు చేశారు. క్రైస్తవ సోదరుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ సోదరులకు ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్ట చర్యలు తీసుకుంటుందని అన్నారు. క్రైస్తవ సోదరులకు ఏవైనా సమస్యలు ఉంటే సోమవారం జరిగే ప్రధాని కార్యక్రమంలో సమర్పించాలని, ప్రాధాన్యత అంశంగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 571 అనుసరించి అవకాశం మేరకు భూ కేటాయింపులు చేయడం జరుగుతుందని అన్నారు. క్రైస్తవ సోదరులకు భూ సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత లింకు డాక్యుమెంట్స్ సమర్పిస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. చర్చీల నిర్మాణానికి నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు 15 రోజుల లోగా జారీ చేయడం జరుగుతుందని అన్నారు. కుల ధ్రువీకరణ పత్రం 15 రోజులలో మీసేవ యాక్ట్ సిటీజన్ చార్టర్ ప్రకారం జారీ చేస్తామని అన్నారు. చర్చిల నిర్మాణానికి ఆన్లైన్లో అన్ని పర్మిషన్లు తీసుకున్న తర్వాత పనులు మొదలు పెట్టాలని అన్నారు ఎస్సీ కార్పొరేషన్ కింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తామని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవకాశం మేరకు పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రుణాలకు క్రిస్టియన్ మతం తీసుకున్న వారు అందరూ అర్హులు అవుతారని అన్నారు.సమావేశంలో పాల్గొన్న పాస్టర్స్ మాట్లాడుతూ జిల్లాలో క్రైస్తవుల కోసం స్మశాన వాటిక, కమ్యూనిటీ హాల్స్, చర్చిల నిర్మాణానికి అనువైన స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం. ఏ.భారతి జిల్లాలోని పాస్టర్స్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 5న జీపీఓలకు నియామకపత్రాలు జారీ

## : సీసీఎల్ఏ లోకేష్ కుమార్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



జీపీఓ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5న సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు సీసీఎల్ఏ లోకేష్ కుమార్ వెల్లడించారు. జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సీసీఎల్ఏ లోకేష్ కుమార్ మాట్లాడారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు. వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నియా మకాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

### తగిన అన్ని ఏర్పాట్లు చేయాలి

జిల్లా నుంచి జీపీఓ పరీక్ష రాసి 66 మంది ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. అభ్యర్థులను ఈ నెల 5న జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ను నోడల్ ఆఫీసర్ గా నియమించామని తెలిపారు. హైదరాబాద్ తరలివెళ్లే అభ్యర్థులకు కావల్సిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏ.ఓ. రాంరెడ్డి పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత ఉట్టిపడేలా వినాయక నిమజ్జన శోభా యాత్ర

## భజన సంకీర్తనల వైపు

## గ్రామాల మొగ్గు పల్లెల్లో పెరుగుతున్న ధోరణి

సమయజ్యోతి న్యూస్ సెప్టెంబర్ 03 బజార్ హత్నూర్

ఇచ్చోడ మండలంలోని గేర్జం గ్రామంలో వినాయక నిమజ్జన శోభా యాత్ర డీ జే హోరు లేదు బ్యాండు బజాల చప్పుడు లేదు సంఘటితమై గ్రామస్తులు భజన పాటలు లయబద్ధంగా మృదంగ శబ్ధం అందుకు అనుగుణంగా వినసొంపైన తాళాల చప్పుళ్ళతో ఆ శబ్దాలను అనుసరిస్తూ యువత నృత్యం చేస్తూ గణేష్ నిమజ్జనం సాంప్రదాయబద్ధంగా జరిగింది అని గ్రామస్తులు తెలిపారు ఈ విధంగా ప్రతి గ్రామంలో నిమజ్జనం వేడుకలు చేయాలని యువతలో మార్పు రావాలని మా గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని గ్రామస్తులు పేర్కొన్నారు



# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## : అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 03.

సారంగాపూర్ మండలం చించోలి (బి) సమీపంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తరగతి గదులు వసతి గృహ గదులు, పాఠశాల పరిసర ప్రాంతాలు, వంట గదిలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, మెరుగైన వసతులు కల్పించాలన్నారు. పాఠశాల ఆవరణలో నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతిరోజు అన్ని పూటల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని చెప్పారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న విద్య, కల్పిస్తున్న వసతులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ, వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయో అని అడిగారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. విద్యార్థులతో కలిసి అదనపు కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థులకు వండిన ఆహార నాణ్యతను పరిశీలించారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక

## సంపాదకీయం

# అవినీతి కారణంగా బిఆర్ఎస్ అంతర్ధానం !

బిఆర్ఎస్‌లో అవినీతి ఉందని, పాలనను అడ్డంపెట్టుకుని అందరూ బాగా సంపాదించారని కవిత వ్యాఖ్యల వల్ల మరింత స్పష్టం అయ్యింది. హరీష్ రావు, సంతోష్ రావులు బాగా సంపాదించారని కవితే స్వయంగా ఆరోపిస్తున్నారు. వారే మీడియాను ఆడిస్తున్నారని కూడా చెప్పారు. కెసిఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయడమే వారి లక్ష్యం అని కూడా ఆమె చెప్పారు. మొత్తంగా ఇదంతా బిఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలకు కారణంగా చూడాలి. అన్నింటికీ మించి కెసిఆర్ కేవలం ఫామ్‌హౌజ్‌కే పరిమితంకావడం, అధికారం పోగానే ప్రజల్లోకి రాకపోవడం వల్ల పార్టీ పతనానికి చేరిందని చెప్పాలి. అధికారం ఉండగా అవినీతిలో మునిగారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కాలరాశారు. అధికారం, డబ్బుతో విర్రవీగారు. తాను అచేతనంగా మారడంతో సమస్యలు వస్తున్నాయని ఇప్పుడు కెసిఆర్ గుర్తించడం లేదు. తాను కట్టిన కాళేశ్వరం సకల సమస్యలకు సమాధానమని చెప్పిన నేత, దానిని ఎదుర్కొనేందుకు ముందుకు రాలేదు. అసెంబ్లీకి ముఖం చాటేశారు. ఇదంతా కేవంల ఏడాదిన్నరలో పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే దశకు చేరుకోవడానికి కేవలం కెసిఆర్ స్వయంకృతం తప్ప మరోటి కాదు. నాయకుడు అన్న వాడు ఎప్పుడూ ఉత్సాహంగా ముందుకు సాగాలి. అవినీతిని ఎదుర్కోవాలి. అధికారం ఉంటే అనుభవించమే కాదు...అవమానాలు వచ్చినా ధైర్యంగా నిలబడాలి. అప్పుడే నేతగా ప్రజలు గుర్తిస్తారు. కవిత వ్యవహారంతోఇప్పుడు బిఆర్ఎస్ అవినీతి పతాక స్థాయిలో కనిపిస్తోంది. అనేక పథకాల ద్వారా పార్టీలో ఉన్నవారు ఎంతగా సంపాదించారో ప్రజలకు అర్థం అయ్యింది. ప్రాంతీయ పార్టీలు అన్నీ తట్టుకుని నిలబడగలగాలంటే నేత అన్నవాడు గట్టిగా ఉండాలి. కానీ కెసిఆర్ తనకు నచ్చిన విధంగా ఉంటూ వచ్చాడు. అధికారం ఉన్నప్పుడు నడిచింది. కానీ ఇప్పుడు నడవదు. అందుకే బిఆర్ఎస్ మనుగడ అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా మూడు దశాబ్దాల క్రితం ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు ఇంకా అదే ఉత్సాహంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తనను జైలులో వేసినా గట్టిగా నిలబడి కొట్లాడాడు. పార్టీలో కార్యకర్తలకు, నేతలకు ధైర్యం ఇచ్చాడు. తరిగి పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చే వరకు విశ్రమించలేదు. ఇది చంద్రబాబు పట్టుదలకు తార్కాణంగా చూడాలి. చంద్రబాబుతో పోలిస్తే వయసులో చిన్నవాడైనా కెసిఆర్ అంతగా ఏనాడూ నిలబడలేకపోయారు. ఇకపోతే ప్రాంతీయ పార్టీలు కేంద్రంలో ఏ పార్టీతో సంబంధాలు పెట్టుకున్నాయన్నది ప్రధానం కాదు. అవసరార్థం అది కామన్‌గా జరుగుతూనే ఉంటుంది. కాదనుకుంటే వదిలేస్తుంటారు. చంద్రబాబులాగా కరుణానిధి, మమతా బెనర్జీ, జయలలిత కూడా బీజేపీతో నూ కాంగ్రెస్ తోనూ సంబంధాలు ఏర్పర్చుకున్నవారే. అయినా వారు తమ అస్తిత్వాన్ని పణంగా పెట్టి రాజకీయం నెరప లేదు. వారు ప్రజల్లో ఉంటూనే రాజకీయం చేశారు. ఏది జరిగినా ఓటమిని అంత సులభంగా అంగీకరించే వారు కారు. పట్టుబట్టి మళ్లీ గెలవడానికి సర్వశక్తులు ఒడ్డేవారు. ఆ తెగువ కేసీఆర్‌లో కనిపించడం లేదు. ప్రజలకు అసవరమైతే వారే ఓటేస్తారని భావించే రకంగా కెసిఆర్ ఉంటున్నారు. అందుకే ఆయన పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పడ్డ లక్ష్యాలకు, ఆశయాలకూ దూరం కావడంతో పాటు, కెసిఆర్ నేల విడిచి సాము చేయడం వల్ల పార్టీ ఈ దుస్థితిని ఎదుర్కొంటుందన్నది ముమ్మాటికి నిజం. కవితను బయటకు పంపడం ద్వారా ఓ రకంగా పార్టీకి మరిన్ని సంక్షోభాలు తెచ్చుకున్న ట్లుగానే గుర్తించాలి. అలాగే పార్టీ అవినీతి పాలన చేసిందన్న వాదనకు కవిత వ్యాఖ్యలు బలం చేకూర్చాయి. హరీష్ రావు, సంతోష్‌లపై అవినీతి మరకలు వేసినా అవి నేరుగా కెసిఆర్‌కే తాకాయని గుర్తించాలి. ప్రాంతీయ నాయకులకున్న స్థిరత్వం, లక్ష్యశుద్ధి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కేసీఆర్ దగ్గర లేకపోవడం కూడా ఇందుకు కారణంగా చూడాలి. అధికారం వస్తే అనుభవించడ లేకుంటే వదిలేయడం అన్న తార్కిక ధోరణిలో కెసిఆర్ ఉండడం కూడా పార్టీ పతనానికి కారణంగా చూడాలి. తెలంగాణ ప్రజల్లో, ముఖ్యంగా సామాజికంగా బలహీనవర్గాల్లో ఆకాంక్షలు పెరిగిపోయిన క్రమంలో జయశంకర్, కోదండరాం వంటి అనేక మంది నేతలు నిర్మించిన ఉద్యమం ఆయన రాజకీయంగా బలపడేం దుకు తోడ్పడింది. కానీ దానిని ఆయన గుర్తించలేదు. జయశంకర్ సార్ ఎన్ని అవమానాలు ఎదురైనా ఓర్మితో భరించారు. ఇక కోదండరామ్‌తో పాటు అనేకమంది ఉద్యమకారులను కెసిఆర్ మెడపట్టి గెంటేశారు. అసోంలో అస్సాం గణపరిషత్ కూడా ఇలాగే పతనం అయ్యింది. ప్రాంతీయ పార్టీల్లో వారసులు ఉండడం, తండ్రి తరవాత వారు పెత్తనం చేయడం సహజం. మమతా బెనర్జీకి కూడా మేనల్లుడు వారసుడిలా వెన్నంటి ఉన్నారు. కాని ఆ పార్టీలేవీ వారసుల మూలంగా అంతర్గత సంక్షోభంలో చిక్కుకోలేదు. ములాయం, లాలూప్రసాద్, కరుణానిధి, శిబూ సోరెన్‌ల వారసులే ఆ తర్వాత ముఖ్యమంత్రులయ్యారు. పైగా వారి బంధువులు కూడా పార్టీల్లో, పదవుల్లో కీలక స్థానాలు పోషించారు. జయలలిత ఉన్నప్పుడు నెచ్చెలి శశికళ పెత్తనం చేశారు. కానీ పార్టీని దెబ్బతీయలేదు. కాంగ్రెస్‌లో కూడా రాహుల్, ప్రియాంక ఎంత సన్నిహితంగా, ఎవరి బాధ్యతలు వారు నెరవేరుస్తూ, అధికారం కోసం చెమటోడుస్తున్నారు. కానీ బీఆర్ఎస్ కుటుంబసభ్యుల వల్ల దెబ్బతింటున్నదని గట్టిగా చెప్పానికి కవిత సస్పెన్షన్ కారణంగా చూడాలి. కేసీఆర్ పార్టీని గాలికి వదిలేయడం, ప్రజల్లోకి రాకపోవడం, చుట్కోటరీల ప్రభావానికి లోను కావడం వల్ల కవితను దూరం చేసుకోవడంతో పాటు, ఇంటిగుట్టును రోడ్డున పడేసుకున్నారు. కెసిఆర్ అప్రమత్తంగా, జాగ్రత్తగా లేకపోవడం వల్ల, సరైన మార్గదర్శకత్వం అందించపోవడం వల్ల, ఎవరి పాత్ర ఏంటన్నది నిర్దేశించకపోవడం వల్ల ఇప్పుడు కోలుకోలేని దెబ్బతిన్నారనే చెప్పాలి. కెసిఆర్ విషయాన్ని గ్రహించరు...ఎవరైనా ఏమైనా చెబితే అర్థం చేసుకోరు. దేశ రాజకీయాల్లో చక్రం తిప్పగలనని ఆశించిన కెసిఆర్ అలా ప్రచారం చేసుకున్న తీరు కూడా ఆయనలోని నాయకత్వ లోపాన్ని ఎత్తి చూపింది. ఫాంహౌజ్‌లో ఉంటూ పూర్తిగా జాతీయ రాజకీయాలపై దృష్టి సారించడం సాధ్యం కాదని తెలుసుకోలేదు. ఇంటిని చక్కదిద్దుకోలేక ఇప్పుడు ప్రజల్లో అభాసు పాలయ్యారు. ఇంటిగుట్టును బయటపెట్టుకున్నారు. కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల్లో అవినీతిపై విచారణ జరుగుతున్న వేళ దానిని ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలం కావడం కూడా కెసిఆర్ నాయకత్వ లోపానికి నిదర్శనంగా చూడాలి. అలాగే తనచుట్టూ రాజకీయంగా ఆలోచనలు చేసి చెప్పే అనుభవజ్ఞులను దూరం చేసుకున్నారు. కేవలం అధికారం, డబ్బు సంపాదన మత్తులో తెలంగాణను ఆగం చేసిన పార్టీగా బిఆర్ఎస్ మిగిలిపోయింది. త్వరలో అంతర్ధానం అయినా ఆశ్చర్యం లేదు.

# సపోషిత్ గ్రామ పంచాయతీ అభియాన్ సమావేశం

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

మహిళా శిశు సంక్షేమ శాఖా నిజామాబాద్ జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బి ఆధ్వర్యంలో బుధవారంసపోషిత్ గ్రామ పంచాయతీ అభియాన్ సమావేశం నిర్వహించారు. సపోషిత్ గ్రామ పంచాయతీ అభియాన్ లో ఎన్నిక కాబడిన మునిపల్లి, నల్లూరు దుబ్బ తాండ, వెంకటాపూర్ గ్రామాలలో రాజస్థాన్ నుండి వచ్చిన ఓం ప్రకాష్ డిప్యూటీ డైరెక్టర్, సిడిపివో రావత్ రామ్, స్టేట్ కోఆర్డినేటర్ మెర్విన్ పాల్గొని మూడు రోజుల నుండి క్షేత్ర స్థాయిలో అంగన్వాడీ కేంద్రాలలో గమనించిన అంశాల గురించి సీడీపివో లకు, సూపర్ వైజర్ లకు పోషణ్ అభియాన్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. పోషణ్ ట్రాకర్ లో నింపబడిన వివరాల ఆధారముగా సపోషిత్ గ్రామ పంచాయతీ లు ఎన్నిక కాబడతాయని, సరైన వివరాలు నమోదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్యాలయము నుండి వచ్చిన ఎక్బాల్ కు, జల్లాకి మంజూరైన 300 అంగన్వాడీ కేంద్రాలలో న్యూట్రి గార్డెన్ లు పెంచడానికి సహాయ సహకారాలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి బి రసూల్ బి కోరారు.





# అర్హులైన జిపిఓస్ కు ఈ నెల 5న సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు.

## - రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా,అదనపు కలెక్టర్ శ్యామలా దేవి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**


అర్హత కలిగిన జీపిఓస్ లకు నియామక ఉత్తర్వుల పంపిణీ ని సమీక్షించడానికి,రెవెన్యూ/సీసీఎల్ఏ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి లోకేష్ కుమార్ హైదరాబాద్ నుండి బుధవారం జిల్లా కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు (రెవెన్యూ)తో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా,అదనపు కలెక్టర్ శ్యామలాదేవి క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా జీపీఓ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ హైటెక్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నారని తెలిపారు.అభ్యర్థులు హైదరాబాద్‌కు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే జిల్లాల వారీగా ఎంపికైన అభ్యర్థులకు ముందుగానే సమాచారం అందించి,సమయానికి హైటెక్స్‌కు చేర్చాలని ఆదేశించారు.



# కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించిన మాజీ కేంద్ర మంత్రి ఎస్ వేణు గోపాల చారి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి,బోథ్ అసెంబ్లీ ఇన్చార్జ్ ఆడే గజేందర్ తలమడుగు తాజా మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి లతో కలిసి బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని సందర్శించారు.వారికి కంది శ్రీనివాస రెడ్డి సాదర స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.జిల్లాలో చేరికలు,పార్టీ బలోపేతం,స్థానిక ఎన్నికలకు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,సందా నర్సింగ్,రామ్ కుమార్,డేరా కృష్ణారెడ్డి,రాంరెడ్డి,నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జ్వరాల నియంత్రణలో జాగ్రత్తలు పాటించాలి: డిఎం అండ్ హెచ్వో రజిత

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

జ్వరాల నియంత్రణలో జాగ్రత్తలు పాటించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్యాధికారిణి రజిత పేర్కొన్నారు. వేములవాడ మండలంలోని సాత్రాజుపల్లి, నూకలమర్రి పల్లె దవాఖాను సందర్శించిన సందర్భంగా మాట్లాడారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం రికార్డులను పరిశీలించి, డ్రైడే కార్యక్రమం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో దోమ లార్వాల నీరు లేకుండా తొలగించి డ్రై డే పాటించాలని, ఇంటి పరిసరాలు, గ్రామ పరిసరాలు చెత్తాచెదారం లేకుండా, వ్యక్తిగత పరిశుభ్రత పాటించి జ్వరాల నియంత్రణలో జాగ్రత్తలు పాటించాలని, గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించాలని, వైద్యం సిబ్బందికి దిశా నిర్దేశనం చేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ బాలచంద్రం, గంగం రాజు, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంట వెంటనే పూర్తి చేయాలని : జిల్లా కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్,**

**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 03.**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెంట వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం రాత్రి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, వన మహోత్సవం, గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇండ్ల కు సంబంధించిన వివరాలను హౌసింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన వెంట వెంటనే పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవా లన్నారు. పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై నిరంతరం పర్యవేక్షించి, ఇండ్ల నిర్మాణం త్వరిత గతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఎక్కడ కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇసుక




కొరత రాకుండా చూడాలన్నారు. నిర్మాణానికి డబ్బులు లేని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మహిళా స్వయం సంఘాల ద్వారా రుణాలు అందించాలని తెలిపారు.జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలన్నారు. శాఖల వారీగా కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యం, నాటిన మొక్కలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొక్కలు నాటిన వెంటనే సంబంధిత సైట్ లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో మొక్కలు నాటే ప్రక్రియ దాదాపు పూర్తి అయ్యిందని, మిగిలిపోయిన లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలని అన్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ, ఇటీవలి భారీ వర్షాలు కురిసినందున గ్రామాల్లో మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడ కూడా మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. గ్రామాల్లో, అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఎప్పటికప్పుడు ఫాగింగ్ చేయాలన్నారు. నీరు అధికంగా నిల్వ ఉండే చోట దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ఆయిల్ బాల్స్ వేయాలని చెప్పారు. ఇటీవలి జిల్లాలో భారీ వర్షాలు కురిసి, వరదలు సంభవించినప్పుడు అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, వారికి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నందుకు అధికారులందరిని కలెక్టర్ అభినందించారు.ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, పంచాయతీ అధికారి శ్రీనివాస్, జెడ్పీ సీఈవో గోవింద్, డీఆర్డీవో విజయలక్ష్మి, పిడి హౌసింగ్ రాజేశ్వర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అల్పాహారం,తాగు నీటిని ఏర్పాటు చేసిన డాక్టర్ ఎం. శ్రీధర్ గౌడ్.

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.



అమరచింత పట్టణంలో గురువారం జరగబోయే వినాయక నిమజ్జన ఉత్సవ కార్యక్రమానికి ఆత్మకూరు పట్టణానికి చెందిన పెద్దమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణ కమిటి వినాయక నిమజ్జన ఉత్సవ కమిటి అధ్యక్షుడు మాజీ ఎంపిపి ఎంవీ రామన్ సీబీస్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్ అమరచింత పట్టణంలోని 18 వినాయక మండపాలకు అల్పాహారం పులిహెూర, వాటర్ ప్యాకెట్ లు పంపిణీ చేయడానికి దాతగా ముందుకు వచ్చారు.డాక్టర్ ఎం. శ్రీధర్ గౌడ్ కుటుంబసభ్యులకు విఘ్నేశ్వరుడు ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని కోరుతూ వినాయక నిమజ్జన ఉత్సవ కమిటీ కృత్జతలు తెలిపారు.

## విద్యానగర్ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మండల కేంద్రంలోని విద్యానగర్ వినాయక మండపం వద్ద శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విద్యానగర్ విగ్రహ దాత, అన్న దాత గాయత్రి శ్రీను, కాలనీవాసులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

సమయజ్యోతి న్యూస్ సిరిసిల్ల ప్రతినిధి.

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు.అనంతరం సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఈవినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారని, జిల్లా పరిదిలో ప్రజలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ముఖ్యంగా జిల్లా పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల నిర్వాహకులు, యువత జాగ్రత్తలు తీసుకోవడం కనిపించిందని, ఇదేరీతిలో నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు ఎస్పీ తెలిపారు.అనంతరం పోలీస్ కార్యాలయంలో గత ఏడూ రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభయాత్రను ఎస్పీ ప్రారంబించగా గణపతి దేవుని ప్రతిమను డప్పు వాయిద్యాలతో, పోలీస్ అధికారులు సిబ్బంది, పిల్లలు, మహిళల కోలాటం ఆట పాటలతో అందరు ఆనందోత్సవ నృత్యాలతో కోలాహలం మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి మానేరు నదిలో నిమజ్జనం చేశారు,ఈకార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య,సి.ఐ లు , ఆర్ఐలు, ఎస్.ఐ లు, కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎరువుల గోడౌన్, పల్లె దవాఖాన ను తనిఖీ చేసిన కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, సెప్టెంబర్ 03 :

జక్రాన్ పల్లి, డిచ్పల్లి మండలాల్లో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. డిచ్పల్లి మండలం నడిపల్లి గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ జక్రాన్పల్లి మండలం పడకల్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించారు. ఈ సీజన్ లో ఇంకా ఎంత మొత్తంలో యూరియా ఎరువుల అవసరం పడుతుందని ఆరా తీశారు. స్టాక్ కొంత మిగిలి ఉండగానే, ఇండెంట్ పెట్టి కొత్త స్టాక్ తెప్పించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి దేవికకు సూచించారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. కాగా, పడకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి గురించి కలెక్టర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు అందరూ నిర్మాణాలు చేపట్టేలా క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.





## వాగులో కొట్టుకు పోయిన ఆటో ప్రయాణికులను కాపాడిన పోలీస్ గ్రామస్తులు

సమయజ్యోతి న్యూస్
సెప్టెంబర్ 03 బజార్ హత్నూర్

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని సట్వాజిగూడ వాగులో కొట్టుకపోయిన ఆటో... ఆటోలో 8 మంది ప్రయాణికులు. ప్రవాహం ఉన్న కూడా ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంగా తీసుకువెళ్లే ప్రయత్నం చేయగా వాగులో ప్రవాహానికి ఒక్కసారిగా కొట్టుకపోయిన ఆటో...స్థానికులు సురక్షితంగా వారిని బయటకు తీసి కాపాడారు. పోలీసులు ఇతర అధికారులు అక్కడికి చేరుకొని రహదారిని మూసివేశారు. వాగులు ప్రవహించే ప్రాంతాల్లోకి ఎవరు నిర్లక్ష్యం చేయకూడదని వాగులు దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు.



## నాంపల్లి కోర్టుకు నాగార్జున

హైదరాబాద్,సెప్టెంబర్3(సమయజ్యోతి):

హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టుకు సినీ నటు-డు అక్కినేని నాగార్జున, అక్కినేని నాగ చైతన్య హాజరయ్యారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై న్యాయమూర్తి ఎదుట నాగార్జున, చైతన్య స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అనంతరం నాగార్జున మీడియాతో మాట్లాడుతూ తాను వేసిన పరువునష్టం దావా కేసులో కోర్టుకు హాజరైనట్లు- తెలిపారు. న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతోందన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలం బాట

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం ఇత్వర్ పేట్ గ్రామంలో బుధవారం వ్యవసాయ క్షేత్రాల వద్ద రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ కిషన్ రైతులకు పలు భద్రత సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సుందర్ రావు, లైన్ ఇన్స్పెక్టర్ నరసయ్య, లైన్మెన్లు నవీన్, యాదగిరి, సోమయ్య,రమేష్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## డీజే నిర్వాహకులపై కేసులు.. 3 లక్షల పూచికత్తు జప్తు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్

నవిపేట్ మండలం నిజాంపూర్ గ్రామంలో మంగళవారం మధ్య రాత్రి రెండు డీజే సిస్టంలు పరిమితికి మించి సౌండ్ పెట్టి, ప్రజలకు ఇబ్బంది చేయగా, డీజే లను సీజ్ చేసి, వాటి యజమానులు ధారావత్ రమేష్, గంగాధర్, పుల్ల అరవింద్ లపై రెండు కేసులు నమోదు చేసినట్లుగా బుధవారము నిజామాబాద్ దక్షిణ గ్రామీణ సీఐ శ్రీనివాసు, నవీపేట ఎస్సై తిరుపతి తో కలిసి, ఒక ప్రకటనలో తెలిపారు. ధారావత్ రమేష్ ను ఇంతకు ముందే తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయగా, ఆ నిబంధనాలు అతిక్రమించినందుకు గాను నవీపేట్ తహసీల్దార్ వద్ద హాజరు పరచి, బైండ్ ఓవర్ చేసిన పూచీకత్తు నగదు 3 లక్షల జప్తు కు ఆదేశాలు జారీ చేశారని, గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజే నిబంధనలు అతిక్రమించడం, మద్యం సేవించడం వంటి చట్ట విరుద్ధ చర్యలు ఎవరు చేసినా వారిపై కఠిన చర్యలు గైకొంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని కోరారు.






## ఈ నెల 5న జీ.పీ.ఓ లకు నియామక పత్రాలు

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ సెప్టెంబర్ 03 :

ఈ నెల 5 వ తేదీన హైదరాబాద్ లోని హైటెక్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్రామ పాలన అధికారుల(జీపీఓ)కు నియామకపత్రాలు అందజేయబడతాయని, జీపీఓ లుగా ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్ కు వచ్చేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ సూచించారు. జీపీఓ అభ్యర్థులు హైదరాబాద్ వెళ్ళడానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ మాట్లాడుతూ, జీపీఓలుగా ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్న దృష్ట్యా, అభ్యర్థులకు ముందస్తు సమాచారం అందించి హైదరాబాద్ సకాలంలో చేరుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని జిల్లాకు చెందిన మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు కూడా తెలియజేయాలన్నారు. వీ.సీ అనంతరం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా నుండి 301 మంది జీపీఓ లుగా ఎంపికయ్యారని, వీరిని 5వ తేదీన హైదరాబాద్ కు ప్రత్యేక బస్సులలో తరలించేందుకు ఏర్పాట్లు చేశామని అన్నారు. నిజామాబాద్ డివిజనల్ కు చెందిన వారు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానం నుండి, ఆర్మూర్ డివిజన్ వారు ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయం నుండి, బోధన్ డివిజన్ కు చెందిన వారు బోధన్ తహసీల్దార్ కార్యాలయం నుండి బయలుదేరి వెళ్తారని వివరించారు. కాగా, జీపీఓ అభ్యర్థులు అందరూ 5వ తేదీన ఉదయం 7.00 గంటల వరకు పైన పేర్కొన్న ప్రాంతాలకు చేరుకోవాలని, అక్కడి నుండి ప్రత్యేక బస్సులలో వారిని హైదరాబాద్ కు తీసుకెళ్లడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## నిమజ్జనం ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలో బుధవారం తాసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల అధికారులు, గణపతుల నిమజ్జనానికి చేపట్టవల్సిన ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. రహదారి ప్రధాన వీధుల గుండా చెరువు వరకు పరిశీలించి, సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎస్సై శైలేందర్, ఎంపీవో గంగా మోహన్, ట్రాన్స్కో ఎఈ కిషన్, ఆర్ఐ గంగాధర్, జూనియర్ అసిస్టెంట్ లు ప్రభాకర్, సురేష్, నిశాంత్ రెడ్డి, వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.



# చిన్నారిపై అఘాయిత్యం కేసు నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 03.

2020 సంవత్సరంలో కడెం మండలం నచ్చన్నెల్లాపూర్ గ్రామానికి చెందిన 58 ఏళ్ల జాడి నారాయణ అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన 05 ఏళ్ల చిన్నారిపై అఘాయాత్నానికి పాల్పడి అత్యాచారం చేశాడు. ఈ ఘోర ఘటనపై కడెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కేసు విచారణ సందర్భంగా సంబంధిత సాక్ష్యాలు, ఆధారాలను పరిశీలించిన తరువాత, నిర్మల్ జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు – ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానంలో గౌరవ న్యాయమూర్తి శ్రీవాణి నిందితుడికి 20 సంవత్సరాల కఠిన జైలు శిక్ష విధించడంతో పాటు రూ.1,000/– జరిమానా విధించారు.ఈ సందర్భంగా ఎస్పీ డా: జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ...సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని ఎస్పీ తెలిపినారు. నిర్మల్ పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్ష లు పడేలా చేస్తారని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకు కట్టుబడి, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ, న్యాయస్థానాల ద్వారా శిక్షలు పడటానికి తగిన సాక్షులను న్యాయస్థానాలలో ప్రవేశపెట్టటానికి నిర్మల్ పోలీసులు కృషి చేస్తున్నారు.నిందితుడి శిక్ష పడడంలో కృషిచేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. వినోద్ రావు మరియు విచారణ అధికారులు డి.ఉపేందర్ రెడ్డి (అడిషనల్ ఎస్పీ), టి.ప్రేమ్ దీప్(ఎస్ఐ) మరియు డ్యూటీ ఆఫీసర్స్ అయిన ASI – డల్లు సింగ్, ప్రభాకర్ ,నారాయణ కె.శేఖర్, లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# కాళేశ్వరంపై కాంగ్రెస్ కావాలనే కుట్ర చేస్తుంది

## బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ చెవిటోళ్ల అమ్రేష్....

సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణ పేట జిల్లా

కాళేశ్వరం పై కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కుట్రలు చేసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై నిందలు వేస్తున్నారని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయకుండా తప్పించుకోవడం చేస్తుందని గుడెబల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ చెవిటోళ్ళ అమరేష్ బుధవారం రోజు ఏర్పాటు. చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నమస్యలపై దృష్టి పెట్టకుండా ప్రతి రోజు కేసీఆర్ ను తిడుతూ కాలయాపన చేస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పూటకోక్క మాట మాట్లాడుతుందని హేళన చేశారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఎత్తిపోథల పథకం అయిన కాళేశ్వరం మీద కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కేసీఆర్ పై కేసులు నమోదు చేశారని తెలంగాణపై తిరిగి తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు మోడీ చంద్రబాబు నాయుడు కలిసి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలు కాంగ్రెస్ బిజేపి పార్టీల మోసాలను ఎండగట్టి రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు సంతోష్, గోనిపాటి వెంకటేష్, సి సురేష్ వై అయిజనేయులు, తిక్క వెంకటేష్, జి మహేష్, అలకటి సురేష్, తాయప్ప, కనకప్ప, అశోక్, మహేష్, జి శివప్ప, శంక్రప్ప, తదితరులు పాల్గొన్నారు.



# సంకల్ప అవగాహన కార్యక్రమాలను కట్టుదిట్టంగా నిర్వహించాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



సంకల్ప అవగాహన కార్యక్రమాలను కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో మహిళల అభ్యున్నతి పై సంకల్ప్ పేరిట 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహణ పై ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.సెప్టెంబర్ 2 నుంచి సెప్టెంబర్ 12 వరకు 10 రోజుల పాటు సంకల్ప్ హెచ్.ఈ.డబ్ల్యూ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను సిరిసిల్ల జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్, మహిళల సంరక్షణ కోసం ఉన్న చట్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం రూపొందించిన పథకాలు, కార్యక్రమాలు ఇందిరా మహిళా శక్తి, అందుతున్న వివిధ ఉపాధి అవకాశాలపై 500 మంది మహిళలతో అవగాహనా నిర్వహించాలని అన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్ల కు సంపూర్ణ అవగాహన కల్పించి, ఆడపిల్లలను మగ పిల్లలను సమానంగా చూడాలని ఉచితంగా ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పాఠశాలలు డిగ్రీ, నర్సింగ్, మెడికల్, అగ్రికల్చర్ కళాశాలలో ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు సంస్థల్లో జెండర్ సెన్సిటైజేషన్ కార్యక్రమం నిర్వహించాలని, నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ కిషోర్ స్వస్థ క్షేత్రం సందర్శించాలని, సానిటరీ పాడ్ వినియోగం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం పై అవగాహన కల్పించాలని అన్నారు. పనిచేసే ప్రదేశాల్లో మహిళల సేఫ్టీ కోసం ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించాలని, షీ టీమ్స్ బృందాల గురించి చర్చించాలని అన్నారు. ప్రతి కార్యాలయంలో మహిళల వేధింపుల గురించి చర్చించేందుకు అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళలకు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు లీగల్ క్లినిక్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఉన్నత చదువులు, నైపుణ్య శిక్షణ పొందుతున్న మహిళలతో సెల్ఫీ తీసుకుంటూ సామాజిక సమాజంలో మహిళ అభివృద్ధి గురించి ప్రచారం చేయాలని అన్నారు. బాలికలలో అనేమియా నిర్మూలన, మహిళలలో క్యాన్సర్ త్వరగా గుర్తింపు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పాఠశాలలు కళాశాలలో కమ్యూనిటీ ప్లేసెస్ లో అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పోస్కో యాక్ట్ గురించి అందరికీ తెలిసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డి.ఆర్.డి.ఓ శేషాద్రి, డిఈఓ వినోద్ కుమార్, డిపిఓ షరీఫుద్దీన్, జిల్లా వైద్యాధికారి రజిత, సఖి సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన వేడుకలకు ఎం. రవికుమార్ యాదవ్ ఆర్థిక సహాయం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో గురువారం జరిగే వినాయక నిమజ్జన వేడుకలకు ఆత్మకూరు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు. ఎం. రవి కూమర్ యాదవ్ బుధవారం రాత్రి నిర్వాహకులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎం. రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ వినాయక నిమజ్జన వేడుకల్లో సమాజానికి సందేశం తెలిపే మంచి డెకరేషన్ చేసిన మూడు వినాయక మండపాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచే వినాయకులకు సీల్డ్ ల కోసం ఆర్థిక సహాయాన్ని అందజేసి మంచి మనసును చాటుకున్నారు. వినాయక నిమజ్జనం కోసం ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎం.రవికుమార్ యాదవ్ కు అమరచింత వినాయక నిమజ్జన కమిటీ అధ్యక్షులు రాజకుమార్, చిన్న, కుమ్మరి వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.



# పేకాటరాయుళ్ల పై కేసులు..

## నగదు, సెల్ ఫోన్లు, వాహనాలు స్వాధీనం

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ ఎస్సై శైలేందర్ ఆధ్వర్యంలో పోలీసులు పలుచోట్ల దాడులు నిర్వహించి పేకాటరాయళ్లను పట్టుకుని, వారి వద్ద సెల్ ఫోన్లు నగదును స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు. మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘంలో పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నగదు 4710/–తోపాటు రెండు సెల్ ఫోన్లు, ఒక బైకు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. కిసాన్ నగర్ మేదరి సంఘం వద్ద ఆరుగురి పేకాట రాయుళ్లను పట్టుకుని, వారి వద్ద నుండి రూ.3800/– నగదు తోపాటు 4 సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గురుడు కాపు సంఘం ప్రాంతంలో ఏడుగురి పేకాట రాయుళ్లను పట్టుకొని వారి వద్ద 17వేల నగదు, ఆరు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మూడు చోట్ల పట్టుకున్న పలువురు పేకాట రాయుళ్లపై కేసులు నమోదు చేసినట్లుగా ఎస్సై శైలేందర్ తెలిపారు.

# పట్టు చీరల తయారు, హ్యాండ్లూమ్ క్లస్టర్ ను సందర్శించిన జడ్పీ సీఈఓ యాదయ్య.

సమయజ్యోతి న్యూస్ ప్రతి నిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత పట్టు చీరలు, హ్యాండ్లూమ్ క్లస్టర్ ను జడ్పీ సీఈఓ యాదయ్య, ఏ.డి గోవిందు సందర్శించారు. అక్కడ తయారు అయ్యో పట్టు చీరల మగ్గలను, హ్యాండ్లూమ్ షర్ట్స్ లను పరిశీలించారు. ఈ సందర్బంగా మున్సిపల్ కమిషనర్ నాగరాజు హ్యాండ్లింగ్ క్లస్టర్ పక్కన ఉన్న డంపింగ్ యార్డు నుంచి రోజు, రోజు వస్తున్న కుళ్ళిన పోయిన విషపు దుర్వాసన, పొగ మంచును భరించలేకపోతున్నామని మున్సిపాలిటీ కమిషనర్, అధికారులకు వివరించడంతో వారు సానుకూలంగా స్పందించారు. డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. క్లస్టర్ లో తయారైన చీరలు మంచి, మంచి డిజైన్లతో అద్భుతంగా తయారు చేశారాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కంపెనీ సీఈఓ మహంకాళి చంద్రశేఖర్ కంపెనీ డైరెక్టర్ పొబ్బతి వెంకటస్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభను వెలికి తీయడానికే కళ ప్రతిభ పోటీలు

సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి

విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత శక్తులు వెలికి తీయడానికి ప్రతిభా పాటవ పోటీలు దోహదం చేస్తాయని మహా ముత్తారం మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి అన్నారు రాష్ట్ర విద్యా శాఖ ఆదేశం మేరకు మండల స్థాయి కళా ప్రతిభా పోటీలు మోడల్ స్కూల్ దొబ్బల పాడు లో కన్నుల పండువగా జరుగగా ఎం ఈ ఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు అన్ని సాంస్కృతిక కార్యక్రమాలలో పాలు పంచుకుని తమ ప్రతిభను చాటాలని అన్నారు వివిధ పోటీలకు పెద్ద ఎత్తున విద్యార్థులు తరలి రావడం అభినందనీయం అన్నారు ఆత్మీయ అతిథి ములుగు పల్లి ఉన్నత పాఠశాల హెచ్ ఎం కే సాంబ శివ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు మిగతా ప్రతిభ పోటీలలో సత్తా చాటి జిల్లా రాష్ట్ర స్థాయికి ఎదగాలని అన్నారు వివిధ అంశాల్లో గ్రూప్ డాన్స్ సోలో డాన్స్ చిత్ర లేఖనం సోలో సాంగ్స్ స్టోరి టెల్లింగ్ దరువు లలో పోటీలు నిర్వహించగా న్యాయ నిర్ణేతలు గా కామిడి సతీష్ రెడ్డి జాటోత్ రామ్ సింగ్ రామ్ నాయక్ వ్యవహరించారు ఈ కార్యక్రమం లో మహా ముత్తారం గెజిటెడ్ హెచ్ ఎం సురేందర్ రెడ్డి మీనాజీ పేట హెచ్ ఎం సతీష్ ప్రకాష్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షరీఫ్ కే జి బి వి స్పెషల్ ఆఫీసర్ చైతన్య ఉపాధ్యాయులు అజ్మీరా రవీందర్ రాజ శేఖర్ రాజు చంద్ర కళ పాల్గొన్నారు .

**విజేతలు వీరే** స్టోరీ టెల్లింగ్ లో ప్రథమ స్థానం లో బొల్లి శివ గ్రీష్మ ములుగుపల్లి రెండవ స్థానం లో డి రక్షిత మోడల్ స్కూల్ దొబ్బలపాడు సోలో సాంగ్ లో ప్రథమ అను రాధ ములుగు పల్లి రెండవ స్థానం లో లాస్య కే జి బి వి గ్రూపు డాన్స్ ప్రథమ రిష్విక టీమ్ మోడల్ స్కూల్ రెండవ స్థానం శివ గ్రీష్మ టీమ్ ములుగు పల్లి సోలో డాన్స్ ప్రథమ రిష్విక రెండవ స్థానం లావణ్య కే జి బి వి చిత్ర లేఖనం లో కే పావని ప్రథమ ములుగు పల్లి శృతిక రెండవ స్థానం మోడల్ స్కూల్ విజేతలుగా నిలిచారు జిల్లా స్థాయి పోటీలకు గెలిచిన విజేతలను పంపడం జరుగుతుందని ఎం ఈ ఓ రవీందర్ రెడ్డి తెలిపారు




# డిఈఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు

నిర్మల్, సెప్టెంబర్ 03.(సమయజ్యోతి)

సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఎ. వసీం మరియు సయ్యద్ మజార్ హుస్సేన్ ఇంజనీర్ ఎన్.ఆర్.ఐ. కొత్త జిల్లా విద్యా అధికారి నిర్మల్ దర్శనం భోజన్నను కలెక్టరేట్ నిర్మల్ లోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐడిఓసి) లోని ఆయన కార్యాలయంలో కలిసి జిల్లా విద్యా అధికారిగా బాధ్యతలు స్వీకరించినందుకు అభినందించారు మరియు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా విద్యా అధికారి భోజన్న పదవీకాలంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించబడుతుందని మరియు విద్య మరియు శిక్షణ వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని మరియు విద్యార్థ, ఉపాధ్యాయ సమాజం యొక్క సమస్యలు పరిష్కారమవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వారికి జిల్లా విద్యా అధికారిభోజన్న కృతజ్ఞతలు తెలుపుతుజిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను మరింత మెరుగుపరచడానికి, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు అత్యుత్తమ ఆహారం మరియు నివాస సౌకర్యాలను అందించడానికి మరియు 10వ తరగతి SSC ఫలితాల్లో జిల్లా అత్యున్నత స్థానంలో ఉండేలా చూసుకోవడానికి తాను క్రుషి చేస్తానని జిల్లా విద్యా అధికారి భోజన్న తెలిపారు.



# చైనా రక్షణ పాటవ ప్రదర్శన

## పుతిన్ సహా ప్రపంచ దేశాల ప్రతినిధులు హాజరు

బీజింగ్,సెప్టెంబర్3(సమయజ్యోతి):

చైనా మరోమారు తన సైనిక పాటవాన్ని ప్రదర్శించింది. తియాన్మెన్ స్క్వేర్ వేదికగా ఏర్పాటు చేసిన సైనిక బలాన్ని ప్రపంచదేశాలు వీక్షించేలా చేసింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ లాంటి వారు పాల్గొనడం విశేషం. అమెరికా సుంకాల బెదిరింపుల వేళ.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచం ముందు రెండు ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని అన్నారు. శాంతా–యుద్ధమా, చర్చలా–ఘర్షణా.. ఏం కావాలో తేల్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా ఆయుధ ప్రదర్శన ఏర్పాటు–చేసింది. ఈక్రమంలో తొలిసారి అధునాతన యుద్ధ విమానాలు, క్షిపణులు, ఎలక్ట్రానిక్ యుద్ధ సామగ్రిని ప్రదర్శించింది. ఈ కార్యక్రమానికి 26 దేశాల నేతలు హాజరయ్యారు. ప్రతిష్ఠాత్మక తియానన్మేన్ స్క్వేర్ ఇందుకు వేదికైంది. దీనిని ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శలు గుప్పించారు. జిన్‌పింగ్‌తో పాటు– ఇందులో పాల్గొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్ , ఉత్తరకొరియా నాయకుడు కిమ్‌జోంగ్ ఉన్ గురించి ట్రంప్ మాట్లాడుతూ.. ఈ ముగ్గురు యూఎస్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. రెండో ప్రపంచయుద్ధంలో చైనా కోసం పోరాడిన అమెరికన్ సైనికుల త్యాగాలను గుర్తించాలన్నారు. యుద్ధం నేపథ్యంలో చైనాకు మద్దతిచ్చి, ప్రాణత్యాగం చేసిన అమెరికన్ సైనికులను జిన్‌పింగ్ గుర్తిస్తారా.. లేదా..? అనేది పెద్ద ప్రశ్న అని ట్రంప్ అన్నారు. ఈ తరుణంలో జిన్‌పింగ్ నుంచి స్పందన వచ్చింది. దేశం సైనిక సామర్థ్యాలను మరింత పెంచుతామని ఈసందర్భంగా చైనా అధ్యక్షుడు ప్రతిజ్ఞ చేశారు. దేశ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాన్ని రక్షించడంలో సైనికులు కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఈసందర్భంగా తైవాన్‌ను పరోక్షంగా ప్రస్తావించారు. అది తమ దేశంలో భాగమని బీజింగ్ ఎప్పటినుంచో వాదిస్తోంది. ప్రస్తుతం అక్కడ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇక, ఈ కార్యక్రమంలో చైనాలో భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్ హాజరయ్యారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవులు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు పాల్గొన్నారు.

# బీజింగ్‌లో కిమ్‌తో పుతిన్ ప్రత్యేక భేటీ

## ఉక్రెయిన్‌తో యుద్ధంలో సాయపడినందుకు కృతజ్ఞతలు

బీజింగ్,సెప్టెంబర్3(సమయజ్యోతి):

ఉక్రెయిన్ ఆక్రమించుకొన్న క్రస్క్ ప్రాంతాన్ని తిరిగి స్వాధీనం చేసుకొనేందుకు ఉత్తరకొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ చేసిన సాయానికి రష్యా అధినేత పుతిన్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ యుద్ధంలో మాస్కో సేనలకు అండగా.. ఉత్తరకొరియా నుంచి కూడా ప్రత్యేక దళాలు రంగంలోకి దిగిన విషయం తెలిసిందే. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా బీజింగ్‌లో ప్రత్యేక పరేడ్ ఏర్పాటు–చేసింది. దీనికి పుతిన్ , కిమ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వీరిద్దరి మధ్య ప్రత్యేక భేటీ– జరిగింది. దీనిలో కిమ్ సాయాన్ని రష్యా అధినేత అభినందించారు. ఇరువురు నేతలు కలిసి ఒకే కారులో ప్రయాణించారు. ఈసందర్భంగా పలు అంశాలపై చర్చించారు. రష్యాలోని దాదాపు 2 లక్షల జనాభా ఉన్న క్రస్క్ ప్రాంతాన్ని గతేడాది ఉక్రెయిన్ (÷ఖసశ।) దళాలు ఆక్రమించాయి. దీంతో అక్కడి ప్రజలు నగరాన్ని వీడారు. కొన్ని నెలల తరువాత ఉత్తర కొరియా దళాల సాయంతో రష్యా ఈ ప్రాంతంలో చాలా భాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకొంది. కిమ్ దాదాపు 11,000 మంది సైనికులను ఇక్కడికి పంపారు. ఈ ఏడాది జనవరిలో ఇద్దరు సైనికులను ఉక్రెయిన్ దళాలు బంధించాయి.

# కుమార్తెతో దర్శనమిచ్చిన కిమ్

## ఆమె తదుపరి కొరియా నేత అంటూ ప్రచారం

బీజింగ్,సెప్టెంబర్3(సమయజ్యోతి):

చైనా మిలిటరీ డే పరేడ్‌కు హాజరైన ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తన కుమార్తె కిమ్–జు–యే తో కనిపించారు. ఆయన వెంట తన 13 ఏళ్ల కుమార్తె కిమ్–జు–యే విదేశీ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. దీంతో కిమ్ తర్వాత పాలనా పగ్గాలు ఆమె అందుకోనున్నారనే వార్తలకు ఇది సంకేతమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. రెండో ప్రపంచయుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా ఏర్పాటు–చేసిన ఆయుధ ప్రదర్శన, సైనిక కవాతులో కిమ్‌తో పాటు– ఆయన కుమార్తె పాల్గొంది. కిమ్ బుల్లెట్ ప్రూఫ్ రైలులో మంగళవారం బీజింగ్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. రైలు నుంచి దిగివస్తున్న సమయంలో ఆమె కిమ్ వెనక ఉన్నట్లు– అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. మొదటిసారిగా 2022లో కిమ్ తన కుమార్తెను ప్రపంచానికి పరిచయం చేశారు. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ప్రయోగస్థలం వద్దకు ఆమెను వెంట తీసుకువచ్చారు. అనంతరం 2023లో మిలిటరీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాజధాని నగరం ప్యాంగ్యాంగ్‌లో ఐసీబీఎంలు, ఇతర ఆయుధాలను ప్రదర్శించిన సమయంలో కిమ్–జు–యే కనిపించింది. నాటినుంచి పలు అధికారిక కార్యక్రమాలకు కూడా హాజరవుతోంది. ఇలా పదేపదే కుమార్తెతో ప్రత్యక్షమవడం వెనక.. భవిష్యత్తులో పగ్గాలు తన వారసులకే దక్కుతాయన్న సంకేతాలను కిమ్ పంపుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. కిమ్–జు–యే మొదటిసారి కనిపించినప్పుడు ఆమె కిమ్ 'ప్రియమైన కుమార్తె'గా అక్కడి మీడియా అభివర్ణించింది. అనంతరం గౌరవనీయమైన కుమార్తె అంటూ ప్రస్తావించింది. ఈ విశేషణాన్ని అత్యంత గౌరవనీయులకు మాత్రమే ఉపయోగిస్తారు. కిమ్ కూడా భవిష్యత్తు నాయకుడిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న తర్వాతే ఆయన్ను గౌరవనీయ కామ్రేడ్‌గా పిలిచారు. ఇవన్నీ ఆమె వారసురాలన్న వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. అయితే ప్రస్తుతం ఆమె వయస్సు 13 ఏళ్లే కావడంతో.. వారసత్వ పగ్గాలు అప్పగించడానికి చాలా సమయం ఉందని ఉత్తర కొరియా వ్యవహారాలను గమనించే కొందరు నిపుణులు విశ్లేషిస్తున్నారు. కాగా దక్షిణకొరియా నిఘా వర్గాల ప్రకారం కిమ్‌కు ముగ్గురు పిల్లలు. తొలి సంతానం కుమారుడు. కిమ్ అనంతరం ఆయనకు రెండో సంతానంగా పుట్టిన కుమార్తె కిమ్–జు–యే అధికారాన్ని చేపట్టే అవకాశం ఉందని స్థానిక అధికారిక వర్గాలు పేర్కొంటున్నాయి. కిమ్ కూడా వంశపారంపర్యంగానే అధికారానికి వచ్చారు. తండ్రి కిమ్ జోంగ్–2 2011లో మరణానంతరం పగ్గాలు చేపట్టారు.



# హరీష్ రావు, రేవంత్ కుమ్మక్కు నిజమే

గతంలోనే తాను ఈ విషయం చెప్పా

ఇప్పుడు కవిత కొత్తగా చెప్పిందేమీ లేదు

పోచంపల్లి, నవీన్‌రావు అక్రమాలపై విచారణ జరపాలి

మీడియాతో ఎంపి రఘునందన్ రావు డిమాండ్

హైదరాబాద్,సెప్టెంబర్3(సమయజ్యోతి):



రేవంత్‌రెడ్డి, హరీశ్‌రావు కుమ్మక్కయ్యారని తాను గతంలోనే చెప్పానని భాజపా ఎంపీ రఘునందన్ రావు అన్నారు. కవిత కూడా ఇప్పుడు అదే విషయంచెబుతోందని అన్నారు. ఆమె ఇప్పుడు మీడియాతో కొత్తగా చెప్పింది ఏం లేదని పేర్కొన్నారు. వాళ్ల పార్టీ వ్యవహారాల గురించి మాట్లాడదల్చుకోలేదని తెలిపారు. కవిత చెప్పిన మోకిల ప్రాజెక్టు అవకతవకల గురించి విచారించాలని చెప్పారు. పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాలపై విచారణ జరపాలన్నారు. జడ్పీ అధ్యక్షుడిగా నన్ను ఎవరు ఓడించారో గతంలో కేసీఆర్‌కు చెప్పాను. ఆరోజు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మెదక్ ఎంపీ ఎన్నికల్లో ఇబ్బందిపెట్టాలని చూసినట్లు– గతంలోనే చెప్పా. కవిత ఇంకా వేరే విషయాలు కూడా మాట్లాడితే బాగుండేది. ఆమె మాటలతో భారత రాష్ట్ర సమితి అవినీతి పునాదుల మీద విస్తరించబడిందని తేలింది. మళ్లీ వచ్చే ఎపిసోడ్‌లో భారత రాష్ట్ర సమితి పెద్దలు చేసిన అవినీతిని బయటపెడితే బాగుంటుంది. పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రావు చేసిన అక్రమాల మీద మీరు పార్టీలో, ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని రఘునందన్‌రావు కవితను ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీలో తాజాగా చోటు– చేసుకున్న పరిణామాల నేపథ్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. దుబ్బాకకు మీ కుటుంబం చేసిన అన్యాయం గురించి తాను అనేక సార్లు చెప్పానన్నారు. అలాగే దుబ్బాకు హరీష్ రావు వల్లే అన్యాయం జరిగిందని కూడా తాను ఆనాడే చెప్పానని తెలిపారు. బీఆర్ఎస్‌లో తాను ఓడిపోవడానికి కారణం ఏమిటో కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు గతంలోనే చెప్పానన్నారు. ఒకే విమానంలో సీఎం రేవంత్ రెడ్డి, హరీష్ రావులు ప్రయాణం చేశారని తాను గతంలోనే చెప్పానని పేర్కొన్నారు. అయితే కవిత చెప్పిన దాంట్లో కొత్తదనం ఏమీ కనిపించడం లేదన్నారు. మోకిల్లాలో జరుగుతున్న విల్లా ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అలాగే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావులపై వెంటనే ఏసీబీ డీజీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన సూచించారు. గతంలో నార్సింగి టాస్క్‌ఫోర్స్ డీసీపీగా సందీప్ రావు చేసిన అరాచకాలు చెప్పాల్సి ఉండేదన్నారు. సంతోష్ రావు వియ్యంకుడి హోదాలో మాత్రమే సందీప్ రావు అనేక అరాచకాలు చేశారని వివరించారు. అతడి ద్వారానే సంతోష్ రావు సెటిల్‌మెంట్లు చేసేవారన్నారు.

# సంతోష్‌కు ధనదాహం ఎక్కువే

## పోచంపల్లి శ్రీనివాసరెడ్డితో వెంచర్లు

హైదరాబాద్,సెప్టెంబర్3(సమయజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ, కేసీఆర్ మరో బంధువు అయిన జోగినపల్లి సంతోష్ కుమార్ మీద కూడా కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు గుప్పించారు. సంతోష్ రావు దన దాహానికి అడ్డుఅదుపు లేదు. సిరిసిల్ల ఇసుక లారీ కేసులో దళితులను టార్చర్ చేసింది సంతోష్.. చెడ్డ పేరు మాత్రం కేటీఆర్‌కు ఇచ్చారు. ముందులో మంచింగ్ చేయడానికి ఒకడు ఉండాలి వీడు వాడే అంటూ విమర్శలు గుప్పించారు. సంతోష్‌కు ఎమ్మెల్యే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు. ఇప్పుడు షాట్. ఇది నాకు చెప్పింది పల్లా రాజేశ్వర్ రెడ్డి. 750 కోట్ల విల్లా ప్రాజెక్టు నిర్మాణంలో వీరిద్దరి దోస్తానా ఉంది. నవీన్ రావు ఎమ్మెల్సీకి పదవి ఎలా వచ్చింది.. సంతోష్ వల్లనే అని నవీన్ స్వయంగా చెప్పుకున్నాడు. హరీష్ రావు , సంతోష్ రావులు తలో వర్గం మేంటేయిన్ చేస్తూ కాంగ్రెస్ , బీజేపీలతో కుమ్మక్కు అయి బిఆర్ఎస్ ఓడిపోయేలా చేశారు. చివరకు కెసిఆర్ కామారెడ్డిలో ఓడిపోయేలా చేశారు. హరీష్ రావు మీడియాను మేనేజ్ చేస్తే, రాం అన్న యూట్యూబ్ ను మేనేజ్ చేస్తారు. రాం అన్నకు చెప్తున్న.. నువ్వు కూడా హరీష్ రావు లాగా నేర్చుకో. కూతురిగా చెప్తున్న వీళ్ళను పార్టీలో ఉంచుకుంటే వీళ్లు మిమ్మల్ని కూడా మింగేస్తారు. వీరు ఇద్దరు మేక వన్నె పులులు అంటూ కెసిఆర్‌ను కవిత హెచ్చరించారు.

# కెసిఆర్‌కు కూతురుకన్నా పార్టీయే ముఖ్యం

## మాజీమంత్రి మల్లారెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్,సెప్టెంబర్3(సమయజ్యోతి):

కెసిఆర్‌కు కూతురుకన్నా, పార్టీ ముఖ్యమని, అందుకే సస్పెండ్ చేశారని భారత రాష్ట్ర సమితి నుంచి ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై ఆ పార్టీ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి స్పందించారు. పార్టీని ధిక్కరించిన ఆమెపై వేటు– వేయడం సరైన నిర్ణయమేనని చెప్పారు. బోయిన్‌పల్లిలో శ్రీవెంకటేశ్వర లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో మల్లారెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌కు కుమార్తె, కుమారుడు ముఖ్యం కాదు.. ఆయనకు పార్టీయే ముఖ్యం. దేశవ్యాప్తంగా ఇలాంటి సస్పెన్షన్లు ప్రతి పార్టీలో జరిగాయి. ప్రతి కుటుంబంలో గొడవలు సహజం. తెలంగాణ ప్రజలే కేసీఆర్‌కు ముఖ్యం. తన కుమార్తె, కుమారుడి కోసం పార్టీని ఆయన నాశనం చేసుకోలేరు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంలో సీబీఐ మాత్రమే కాదు.. ఎవరూ ఏమీ చేయలేరు. సీబీఐ పేరుతో కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలనుకోవడం సరికాదు. ఆయనలాంటి గొప్ప వ్యక్తి తెలంగాణ నాయకుడిగా ఉండటం మనందరి అదృష్టం. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం అంశంపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డ్రామాలు చేస్తోందని మల్లారెడ్డి విమర్శించారు.

# భగ్గుమంటున్న బంగారం ధరలు

## లక్షా పదివేల దిశగా పరుగులు

న్యూఢిల్లీ,సెప్టెంబర్3(సమయజ్యోతి):

బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. గత 10 రోజులుగా పెరుగుతూ వస్తున్న గోల్డ్ రేట్స్.. ఎప్పుడూ లేని విధంగా కొత్త గరిష్ఠాన్ని తాకాయి. బుధవారం బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా ట్రేడ్ అవుతోంది. ఈరోజు 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.880.. 22 క్యారెట్ బంగారం రూ.800 పెరిగింది. ఈ 10 రోజుల్లోనే ఏకంగా 5 వేలకు పైగా పెరగడం విశేషం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం లక్షా పది వేల రూపాయల చేరువకు వచ్చేసింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,06,970గా.. 22 క్యారెట్ల ధర రూ.98,050గా కొనసాగుతోంది. విశాఖ, విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ బంగారం 10 గ్రాముల ధర రూ.1,07,120గా.. 22 క్యారెట్ ధర రూ.98,200గా ట్రేడ్ అవుతోంది. ధరలు పెరుగుతుండడంతో సామాన్యులు కంగారుపడి పోతున్నారు. ఇక దీపావళి నాటికి బంగారం ధరలు ఎలా ఉంటాయో అని –టె–న్షన్ పడుతున్నారు.మరోవైపు వెండి ధర కూడా బంగారం బాటలోనే నడుస్తోంది. గత ఐదు రోజులుగా వెండి పెడుతోంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండిపై ఈరోజు రూ.900 పెరిగి.. రూ.1,27,000గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి లక్షా 37 వేలుగా ఉంది. బుధవారం ఉదయం 10 గంటల వరకు గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్లో నమోదైన గోల్డ్, సిల్వర్ ధరలు ఇవి. ప్రాంతాల వారీగా ధరల్లో మార్పులు ఉంటాయన్న విషయం తెలిసిందే.

# కెసిఆర్‌పై రేవంత్ కుట్రలు

## ప్రజలే తిప్పి కొడతారన్న జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్3(సమయజ్యోతి):

మాజీ సీఎం కేసీఆర్ స్థాయి ఏంటో అందరికీ తెలుసని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు. కేసీఆర్‌పై కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. ఆయనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ పాలనను జనం అసహ్యించుకుంటున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.. రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏంటో చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌పై ఆరోపణలు చేస్తే.. తలదించుకోవాల్సింది సీఎం రేవంతే అని జగదీష్ రెడ్డి విమర్శించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే అని ఉద్ఘాటించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మీద రాష్ట్ర ప్రజలు నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత ఆలోచనలతో.. అధికారంలోకి వచ్చిందని ప్రజలు గ్రహించారని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి కాంగ్రెస్ పతనం ప్రారంభం అవుతుందని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త.. శక్తికి మించి పనిచేయాలని అప్పడే విజయం చేకూరుతుందని పేర్కొన్నారు. కేసీఆర్ మీద వస్తున్న ఆరోపణలకు కాలమే సమాధానం చెబుతుందని.. జగదీష్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



# ప్రియుడి మోజులో కట్టుకున్న భర్త హత్య

## తరవాత కూతురును కడతేర్చిన రాకాసి

## పోలీసుల విచారణతో గట్టురట్టు

భూపాలపల్లి,సెప్టెంబర్3(సమయజ్యోతి):

ప్రియుడి మోజులో పడి భర్త, కూతురిని కసాయి తల్లి హత్య చేసి అడ్డంగా దొరికిపోయింది. ఈ సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో జరిగింది. తొలుత భర్తను చంపి తప్పించుకుంది. అయితే కూతురుకు తెలుస్తుందనే ఉద్దేశ్యంతో ఆమెను కూడా మట్టుబెట్టాలని చేసిన ప్లాన్ బెడిసి కొట్టింది. ఈ క్రమంలో కూతురును చంపి అడవిలో కూతురు మృతదేహం పడేసి చుట్టూ క్షుద్రపూజలు చేసినట్లు– నమ్మించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వడితల గ్రామంలో కవిత అనే మహిళ తన భర్త, కూతురు వర్షిణితో కలిసి ఉంటు–ంది. భర్త పక్షవాతంతో బాధపడుతుండగా అదే గ్రామానికి చెందిన ఓ యువకుడితో వివాహేతర సంబంధం పెట్టు–కుంది. ఈ వివాహేతర సంబంధం గురించి తెలుస్తుందని భర్తను జూన్ 25న చంపి వ్యాధితో చనిపోయాడని నమ్మించి అంత్యక్రియలు చేసింది. ??వివాహేతర సంబంధం విషయం కూతురికి కూడా ఎలాగైనా తెలుస్తుందని ప్రియుడితో కలిసి వర్షిణి(22)ని కసాయి తల్లి కూడా కడతేర్చింది. కూతురు మృతదేహాన్ని భూపాలపల్లి – కాటారం జాతీయ రహదారికి పక్కన అడవిలో పడేసింది. అనంతరం మృతదేహం చుట్టూ నిమ్మకాయలు, పసుపు, కుంకుమ చల్లి ఆధార్ కార్డు పెట్టి నరబలిలా నమ్మించింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు మృతదేహం వద్దకు చేరుకొని కవితను అదుపులోకి తీసుకొని తనదైన శైలిలో ప్రశ్నించడంతో నిజాలు ఒప్పకుంది. 2 నెలల క్రితం ప్రియుడితో కలిసి భర్తను, ఇప్పుడు కూతురిని హత్య చేసినట్లు– ఒప్పుకుంది. మరో హత్య కోసం కూడా ప్లాన్ చేసినట్టు– సమాచారం. దీంతో ప్రియుడు, కవితను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# విదేశాల నుంచి ఆగిన యూరియా దిగుమతులు

## కొరత అందుకేనని వెల్లడించిన కేంద్రం-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

న్యూఢిల్లీ,సెప్టెంబర్3(సమయజ్యోతి):

యుద్ధాల కారణంగా కేంద్రం ఇతర దేశాల నుంచి యూరియా దిగుమతి చేసుకోలేదని, అందువల్లనే కొరత ఏర్పడిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో యూరియా సరైన సమయంలో ఉత్పత్తి చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కొరత తెలంగాణను కూడా పీడిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి 9.8 లక్షల టన్నుల్లో 5.3 లక్షల టన్నులే సరఫరా చేశారు. ప్రతి నెలలో పంపిణీ చేయాల్సిన యూరియాలో కోత పెట్టారు. సెప్టెంబర్‌లో రావాల్సిన 1.6 లక్షల టన్నులు సరఫరా చేయలేదు. ఇతర దేశాల నుంచి వస్తోన్న యూరియానే సరఫరా చేస్తున్నారు. రామగుండం పరిశ్రమ నుంచి కూడా ఒక్క బస్తా ఇవ్వలేదు. కొరత కారణంగా రాష్ట్ర రైతులు ఆందోళనలో ఉన్నారు. అన్ని పంటలకు సెప్టెంబర్‌లో యూరియా చివరి కోటా వేయాల్సి ఉంటుందన్నారు. ఇటీవల భారీ వర్షాల వల్ల ఆరేడు జిల్లాల్లో అన్ని శాఖల్లో తీవ్ర నష్టం సంభవించింది. రాష్ట్రంలో పంటలు, రోడ్లు, మౌలిక సౌకర్యాలు దెబ్బతిన్నాయి. చేనేత రంగంపై పన్నులు ఉండకూడదని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాం. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాం. ఆయిల్‌పామ్ దిగుమతిపై సుంకాలు 40 శాతానికి పెంచాలని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారత రాష్ట్ర సమితి నుంచి కవిత సస్పెన్షన్ వ్యవహారంతో తమకు సంబంధం లేని వ్యవహారం అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం వ్యవహారాన్ని సీబీఐ విచారణకు ఇచ్చినట్లు- తెలిపారు. ఏది ఉన్నా.. వాళ్లే చూసుకుంటారన్నారు. ఇదిలావుంటే ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిశారు. ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ.



25000 కనీస మద్దతు ధర కల్పించేలా ఆయిల్ పామ్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని మంత్రి విజ్ఞప్తి. చేశారు. తెలంగాణలోని నారాయణపేట, ములుగు, కొమురంభీం ఆసిఫాబాద్, సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడం జిల్లాలను ప్రధాన్ మంత్రీ ధన్-ధాన్య కృషి యోజన పథకంలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ యంత్రాలపై, మైక్రో ఇరిగేషన్ పరికరాలపై ఉన్న 12 శాతం జీఎస్టీని మినహాంచాలని విజ్ఞప్తి చేశారు. పాస్ఫరస్, పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాలపై సబ్సిడీ పెంచి యూరియాతో సమానంగా ధరలో సమతుల్యత తీసుకురావాలని మంత్రి తుమ్మల కోరారు.

# ఏఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాలి

## జర్నలిస్టులకు మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి సూచన

హైదరాబాద్,సెప్టెంబర్3(సమయజ్యోతి):

బుధవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో కృత్రిమ మేధలో, టూల్స్ టె-క్నిక్స్, వర్క్ షాపును తెలంగాణ మీడియా అకాడమీ, అదిరా డాటా లీడ్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ దినపత్రికలు, టీవీ ఛానల్స్ కు చెందిన తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలకు సంబంధించిన దాదాపు 100 మందికి పైగా జర్నలిస్టులు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిజం రంగంలో కూడా ఏఐని విరివిగా వాడుతున్నారని అన్నారు. అందులో భాగంగా న్యూస్ రూములు పరివర్తన చెందినందున జర్నలిస్టులు కూడా ఏఐ పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజంలో భాగంగా డిజిటల్ మీడియా, సోషల్ మీడియాలో ఏఐ ని జర్నలిస్టులు వృత్తిలో భాగంగా ఉపయోగించుకొని రిపోర్టింగ్ లో సులభతరమైన పద్ధతులను పాటించి తక్కువ సమయంలోనే ఎక్కువ అంశాలను పాఠకులకు, వీక్షకులకు అందించవచ్చు అని ఆయన తెలిపారు. ఏఐ సాంకేతికత పై లోతైన నైపుణ్యం ఉన్న, ఇంటర్నేషనల్ -ట్రైనర్ ఉడుముల సుధాకర్ రెడ్డి శిక్షణ నిర్వహించారు. దేశంలో వివిధ ప్రాంతాలలో ఏఐ శిక్షణ కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. అలాగే మన తెలంగాణలో జర్నలిస్టులకు ఏఐలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం ఇదే మొదటి ప్రయత్నం అని ఆయన అన్నారు. ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టు కూడా నిత్య విద్యార్థి లాగా ఉండాలన్నారు. అదేవిధంగా తాను కూడా నిత్యం ఏదో ఒకటి నేర్చుకుంటూ నిత్య విద్యార్థిగానే కొనసాగుతున్నానని తన వృత్తి జీవితం గురించి వివరించారు. ఏఐ శిక్షణలో భాగంగా ఏఐ టూల్స్ ఉపయోగాలు, ప్రమాదాలు, ఏఐ పద్ధతులు, నియమ నిబంధనలు, ప్రాథమిక అంశాల గురించి విస్తృతంగా వివరించారు. కృత్రిమ మేధ జర్నలిస్టుల వృత్తిలో భాగంగా తప్పనిసరి అయిందని, ఏఐ మనసును భ్రమింప జేసి తప్పుడు సమాచారాన్ని వివక్ష లాంటి సమాచారాన్ని అందించే ప్రమాదం ఉందన్నారు. తన వద్ద



ఉన్న ఉదాహరణల ఆధారంగా ఏఐ అవుట్ పుట్ టూల్స్ కూడా జాతి, మత, వర్గ, లింగ భేదాలు కలిగించే కంటెంట్ ను అందిస్తాయన్నారు. ఆటోమేషన్ లో భాగంగా ఏఐ ఏజెంట్స్ వస్తున్నాయని, దీని ద్వారా రాబోయే కాలంలో వివిధ రకాల ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఆయన తెలియజేశారు. చాట్ జిపిటి, పెర్ప్లెక్సిటీ-, నోట్ బుక్ ఎల్ ఎం, గూగుల్, జెమినయి, మిడ్ జర్ని, సోరా, విఇఓ3, తదితర టూల్స్ ని పరిచయం చేసి జర్నలిస్టులు ఎలా ఉపయోగించాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఉదాహరణల ద్వారా అవగాహన కలిగించారు. ఆఒ డాటా -ట్రైయినింగ్ లో వినియోగంలో లోపం వల్ల, ప్రాంప్టింగ్ ఇంజనీరింగ్ సరిగా చేయకపోవడం వల్ల, ఈ వివక్ష లేదా తప్పుడు సమాచారం వ్యాప్తి చేందుతుంది అన్నారు. ఆఒ నైతిక నియమాలు తదితర అంశాలకు లోబడి జర్నలిస్టులు బాధ్యతా యుతంగా కృత్రిమ మేధ పరిజ్ఞానంను ఉపయోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి లాభం కోసం హరీష్‌పై విమర్శలు

## వీరబ్రహ్మం వద్ద సిద్దయ్యలా పనిచేశాడు

## నిజంగానే ట్రబుల్ షూటర్ అంటూ నిరంజన్ కితాబు

## ఎక్స్ వేదికగా తిప్పికొట్టిన కవిత

హైదరాబాద్,సెప్టెంబర్3(సమయజ్యోతి):

మాజీ మంత్రి హరీష్ రావుపై మాజీ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు కవిత కౌంటర్ ఇచ్చింది. నిజం మాట్లాడినందుకు ఇలాంటి మూల్యం చెల్లించాల్సి వస్తే.. తెలంగాణ ప్రజల కోసం ఇంతకు వందరెట్లు- ఎక్కువైనా భరిస్తా అని ఆమె ఎక్స్ వేదికగా బీఆర్ఎస్‌కు కౌంటర్ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ కవితను టార్గెట్ చేస్తూ.. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కొందరు ఎవరికోసమో.. హరీష్ రావును టార్గెట్ చేస్తూ.. మాట్లాడుతున్నారని మండి పడ్డారు. రక్షణగా ఉండాల్సిన సమయంలో ప్రత్యర్థులకు ఊతం ఇచ్చేలా మాట్లాడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా సమస్య ఉంటే తేల్చుకోవడానికి పద్ధతులు వేరే ఉన్నాయని సూచించారు. శత్రువులకు బలం చేకూర్చేలా మాట్లాడటంలో ఎజెండా ఏంటో ప్రజలు గమనిస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. కవితకు కష్టం వచ్చినప్పుడు హరీష్‌రావు సహా అందరం బాధపడ్డామని గుర్తు చేశారు. వ్యక్తిగత లబ్ధి కోసం ఆరోపణలు సరికాదు నిరంజన్ రెడ్డి హితవు పలికారు. వీరబ్రహ్మం చరిత్రలో సిద్ధయ్యలాగ కేసీఆర్ ఏది చెపితే అది హరీశ్‌రావు చేశారు అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి హరీశ్‌రావు గొప్ప సంపద, ఆయన ట్రబుల్ షూటర్ అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తర్వాత సభలో హరీశ్‌రావు అధికార పక్షాన్ని అద్భుతంగా చెడుగుడు ఆడుకున్నాడు. 30 సార్లు ఆటంకం కలిగించినా అన్ని విషయాలను వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం డొల్లతనాన్ని ఎండగట్టారు. ఎవరి ప్రయోజనం నెరవేర్చడానికో, ఎవరికి బలం చేకూర్చడానికో కొంత మంది హరీశ్‌రావును టార్గెట్ చేసి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. ఆశ్చర్యకరంగా ఉంది. ఈ సందర్భంలో కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి ఎవరైనా సరే తెలంగాణను ప్రేమించే వారు, ప్రత్యేకంగా బీఆర్ఎస్ నేతలు రక్షణ కవచంగా ఉండాల్సిన సందర్భం ఇది. బీఆర్ఎస్‌పై చేస్తున్న కుట్రపూరిత ఆరోపణలరకు తావ్వికుండా చీల్చి చెండాల్సింది పోయి, ఖండించాల్సింది పోయి వారికి ఊతమిచ్చే విధంగా మాట్లాడడం బాధాకరమని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ 2000లో పార్టీ ప్రారంభించినప్పటి నుంచి హరీశ్‌రావు ఉన్నారు. ఎదురు చెప్పకుండా, ప్రశ్నించకుండా.. వీరబ్రహ్మం చరిత్రలో కేసీఆర్ ఏది చెపితే అది సిద్ధయ్యలాగ హరీశ్‌రావు చేశారు. పార్టీ కలర్ కోసం బేగం బజార్ పోయి రంగులు తీసుకొచ్చింది ఆయనే. జలదృశ్యంలో దిమ్మె కట్టించింది హరీశ్‌రావే.. అక్కడ్నుంచి ప్రస్థానం మొదలుపెట్టారు. ఇవాళ శాసనసభలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా క్రమశిక్షణ కలిగిన పార్టీ వర్కర్‌గా పని చేస్తున్నారు. ప్రజల కోసం పని చేశారు హరీశ్‌రావు. విరామం లేకుండా పని చేశారు. ఆయన పనితీరును గతంలో ఇప్పుడు మాట్లాడుతున్న వారు కూడా ప్రశంసించారు. ఇవాళ రివర్స్ గేర్ చేసి ఆలయనను తులనాడి మాట్లాడడం మనసు ఎలా ఒప్పుకుంటుంది అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. ఈటల రాజేందర్ పార్టీలో ఉండేలా చివరి నిమిషం వరకు హరీశ్‌రావు ప్రయత్నించారు. ప్రజాభిమానాన్ని చూరగొనడంలో హరీశ్‌రావును చూసి నేర్చుకోవాలి. బీఆర్ఎస్ పార్టీకి హరీశ్‌రావు ఒక సంపద.. ట్రబుల్ షూటర్.. ఉప ఎన్నిక ఎక్కడ వచ్చినా గెలిపించుకున్న కార్యదక్షుడు ఆయన. ఇలాంటి నాయకులను బలహీన పరుచుకుంటే తెలంగాణ సమాజానికి నష్టం కలుగుతుంది. కాళేశ్వరం అనుమతుల కోసం 27 సార్లు మహారాష్ట్ర పోయిండు. అనేక ప్రయత్నాలు చేసి కాళేశ్వరం నిర్మించారు. కేసీఆర్ ఆయనకు అప్పగించిన అన్ని శాఖలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారు. గతంలో ప్రతిపక్ష పార్టీలు కూడా ఆయన పనితీరును బహిరంగంగా మెచ్చుకున్నాయి. హరీశ్‌రావుపై నిందలు వేయడం సరికాదు. రేవంత్ కాళ్లు హరీశ్‌రావు మొక్కాడు అని రాజకీయాల కోసం నీచంగా మాట్లాడడం సరికాదు. ఇలాంటి ప్రచారం ఎవరూ నమ్మరు. కవితకు కష్టం వచ్చినప్పుడు పార్టీ మొత్తం అండగా నిలిచింది. కవితను జైలు నుంచి తీసుకొచ్చేందుకు కేటీ-ఆర్, హరీశ్‌రావు ఎన్నో ప్రయత్నాలు చేశారని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డొల్లతనాన్ని కేటీ-ఆర్, హరీశ్‌రావు ఎండగడుతున్నారు. ఎవరికి లాభం జరగాలని హరీశ్‌రావును టార్గెట్ చేస్తున్నారు..? కేసీఆర్‌కు వ్యక్తిగత సహాయకుడు సంతోష్ రావు. ఆయన గురించి మాట్లాడడం కూడా సరికాదు. భవిష్యత్ పట్ల ఏదేదో ఊహించుకుని మాట్లాడితే అది అపరిపక్వత అవుతుందని నిరంజన్ రెడ్డి అన్నారు.



# 6న గణేశ్ నిమజ్జన సెలవు ప్రకటన

## నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి: డిసిపి

హైదరాబాద్,సెప్టెంబర్3(సమయజ్యోతి):

గణేశ్ నిమజ్జనం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 6న శనివారం సెలవు ప్రకటించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో సెలవు ఇస్తున్నట్లు- తెలిపింది. అక్టోబర్ 11న రెండో శనివారం పనిదినంగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 6న హైదరాబాద్‌లో జరగనున్న నిమజ్జనానికి జీహెచ్ఎంసీ కట్టుదిట్టమైన ఏర్పాట్లు- చేస్తోంది. ఆరోజున సుమారు 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గణేష్ నిమజ్జనానికి పోలీస్ శాఖ తరుపున అన్ని ఏర్పాట్లు- చేశామని సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి తెలిపారు . నగరవ్యాప్తంగా దాదాపు 3 వేల మంది పోలీసులను మోహరించామని, అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం జరగబోతుందని చెప్పారు. ప్రతి సంవత్సరం లాగే ఖైరతాబాద్ బడా గణపతిని 6వ తేదీ ఉదయాన్నే టస్కర్ ఎక్కిస్తారని, శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి ఏర్పాట్లు- చేశామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను ఐడెంటిఫై చేసి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. ఈ సారి ఖైరతాబాద్ బడా గణపతి శోభాయాత్రకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వస్తున్నారని.. ఆయన రాక సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేస్తున్నామన్నారు డీసీపీ శిల్పవల్లి. ముఖ్యంగా చార్మినార్, ఎంజే మార్కెట్ ఏరియాలో ఎప్పటికప్పుడు పోలీస్ అధికారులు పర్యవేక్షణ ఉంటు-ందని తెలిపారు. గణేషుడి మండపాల దగ్గర ఆకతాయిలను గుర్తించడానికి ఇప్పటికే షీ టీ-మ్స్, ఎస్వోటీ- పోలీసులు మఫ్టీలో విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. వినాయక నిమజ్జనం సందర్భంగా సెప్టెంబర్ 6, 7 తేదీల్లో నగరంలోని పలు ప్రాంతాల్లో ఆంక్షలు ఉంటాయని తెలిపారు. మిలాద్ ఉన్ నబి ర్యాలీని ముస్లింలు ఈ నెల 14కు వాయిదా వేసుకున్నారన్నారు. ఇతర జిల్లాల పోలీసులు, ప్రత్యేక బలగాలను బందోబస్తుకు వాడుతున్నామని చెప్పారు. పెద్ద విగ్రహాలు నిమజ్జనం అయ్యేవరకు కానిస్టేబుల్ స్థాయి అధికారి ఉంటాడని తెలిపారు. ట్యాంక్ బండ్ వద్ద గణేష్ నిమజ్జనం చేసేటప్పుడు విగ్రహాలను విసిరేయకుండా క్రేన్ల సహాయంతోనే నిమజ్జనం చేయాలని సూచించారు.

# కొండపోచమ్మ సాగర్‌కు భారీగా గోదావరి జలాలు

సిద్దిపేట,సెప్టెంబర్3(సమయజ్యోతి):

గజ్వేల్ పరిధిలోని మర్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ జలాశయంలోకి గోదావరి జిల్లాలను ఎత్తిపోసే పక్రియ ప్రారంభమైంది. రంగనాయక సాగర్ జలాశయం నుంచి మల్లన్న సాగర్ జలాశయంలోకి ఎనిమిది పంపుల ద్వారా గోదావరి జలాలను విడుదల చేశారు. మల్లన్న సాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్ పంప్ హౌస్‌కు మూడు పంపుల ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోసే పక్రియను ఈ రోజు ప్రారంభించారు. మూడు పంపుల ద్వారా 3,750 క్యూసెక్కుల నీటిని జలాశయంలోకి విడుదల చేస్తున్నట్లు- జలాశయం నిర్వహణ విభాగం ఏఈ సాయికుమార్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం జలాశయంలో 6.85 టీ-ఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు- తెలిపారు

# భారత్‌లో ఆశ్రయం పొందుతున్న హిందువులకు ఊరట

## పాస్‌పోర్టు లేకున్నా ముస్లిమేతర శరణార్థులకు ఆశ్రయం

న్యూఢిల్లీ,సెప్టెంబర్3(సమయజ్యోతి):

పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ నుంచి వచ్చి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న మైనార్టీలకు కేంద్రం ఊరట కల్పించింది. వివిధ రకాల కారణాలతో డిసెంబరు 31, 2024 తేదీ లోపు భారత్‌కు వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద పాస్‌పోర్టు, ఇతర పత్రాలు లేకపోయినా వారు భారత్‌లో ఉండేందుకు అనుమతిస్తున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. ఆయా దేశాల నుంచి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు భారత పౌరసత్వం కల్పిస్తామని పేర్కొంటూ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే గతేడాది అమల్లోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) ప్రకారం.. 2014 డిసెంబరు 31 కంటే ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థులకు మాత్రమే భారత పౌరసత్వం కల్పించనున్నట్లు- కేంద్రం వెల్లడించింది. తాజాగా ఈ పౌరసత్వ నిబంధనలకు సడలింపులు కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) 2025లో భాగంగా ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- కేంద్ర హోంశాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ‘అఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో మతపరమైన హింసల కారణంగా భయంతో డిసెంబరు 31, 2024 తేదీలోపు భారత్‌ను ఆశ్రయించిన ముస్లిమేతర శరణార్థులకు భారత పౌరసత్వం ఇవ్వడానికి కేంద్రం చర్యలు తీసుకుంటు-ంది. చెల్లుబాటు- అయ్యే గుర్తింపు పత్రాలు లేకపోయినా భారత్‌లో నివసించవచ్చు. ఇకపై వారికి న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోతాయి. దశాబ్దాలతరబడి కాందిశీకుల్లా బతుకుతున్న వారికి గౌరవప్రదమైన జీవితం లభిస్తుంది. దేశంలో ఎక్కడి-కైనా వారు రాకపోకలు సాగించొచ్చు. ఆస్తులు కొనవచ్చని హోంశాఖ వెల్లడించింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వా ం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గతేడాది పౌరసత్వ సవరణ చట్టం-2019 ని అమల్లోకి తెచ్చింది. సీఏఏ (ఈషు౹ఃురూ ఆపు౹పు౹ష ఆ-ష)-2019 చట్టం ప్రకారం.. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం భారత పౌరసత్వాన్ని ఇచ్చేలా కేంద్రం నిబంధనల్ని రూపొందించింది. 2014 డిసెంబరు 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి మన దేశానికి వచ్చిన హిందువులు, -క్రై-స్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. దరఖాస్తు పక్రియ అంతా ఆన్‌లైన్‌లోనే ముగుస్తుంది.

# స్వగ్రామం ఆడ లో వినాయక శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ప్రజలు చేపట్టే ఏ కార్యక్రమంలో నైనా ఎలాంటి విఘ్నాలు రాకుండా పనులు పూర్తి చేయాలని ఆ విఘ్నేశ్వరుని వేడుకున్నానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.నియోజకవర్గంలో కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు ఆయన ఉత్సాహంగా పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన స్వగ్రామమైన జైనథ్ మండలం ఆడ లో గత రాత్రి జరిగిన వినాయకుని నిమజ్జన శోభాయాత్రలో ఆయన పాల్గొన్నారు.ముందుగా వినాయకునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గ్రామస్తులతో యువకులతో కలిసి ఉత్సాహంగా నిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు.



## ఏపీకే ఫైల్స్ పట్ల అప్రమత్తత తప్పనిసరి.

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930 కి సంప్రదించాలి.

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :



ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్న సందర్భంగా,ఆదిలాబాద్ జిల్లా నందు నకిలీ అప్లికేషన్లు ఏపీకె ఫైల్స్ వాట్సాప్ గ్రూపుల నందు తిరుగుతున్నందున ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాలో ఆర్టిఏ ఈ చలాన్ పేరుతో ఏపీకె ఫైల్ తిరుగుతున్న సందర్భంలో జిల్లా ఎస్పి బుధవారం పత్రికా ప్రకటన ద్వారా ప్రజలందరు అవగాహన కలిగి ఉండాలని వివరాలను వెల్లడించారు.ఏపీకే ఫైల్స్ ద్వారా డాటా చోరీ,సైబర్ క్రైమ్ జరిగే అవకాశాలు ఉన్నందున వాటిని ఇన్స్టాల్ చేయకుండా ఉండాలని సూచించారు.అలాంటివి గ్రూపు నందు సంచరిస్తే గ్రూప్ అడ్మిన్లు సభ్యులు దానిని గ్రూప్ నందు తీసివేయాలని సూచించారు.ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి ఫోన్ ద్వారా సంప్రదించాలని సూచించారు.ఎలాంటి సోషల్ మీడియా లేదా డబ్బు నష్టపోయినట్లైతే గోల్డెన్ అవర్ లోపు సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

## భార్యను వేధించిన భర్తకు మూడేళ్ల జైలు, జరిమానా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్




భార్య కనకవ్వను మానసికంగా శారీరకంగా వేధించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన భర్త సదిమెల రామచంద్రంకు, మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు పదివేల రూ.ల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ బుధవారం తీర్పు వెల్లడించినట్లుగా ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇకపై జమ్మికుంటలో ఆగనున్న దక్షిణ్, రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్లు

బండి సంజయ్ విజ్ఞప్తి మేరకు రైళ్లను

ఆపేందుకు రైల్వేశాఖ నిర్ణయం

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు శుభవార్త. ఈ నియోజకవర్గ ప్రజలకు మరో మూడు రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్ నుండి హజ్రత్ నిజాముద్దీన్ (దక్షిణ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ నెంబర్ 12721), హజ్రత్ నిజాముద్దీన్ నుండి హైదరాబాద్ (ట్రైన్ నెంబర్ 12722), సికింద్రాబాద్ నుండి రాయపూర్ వరకు (రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్, ట్రైన్ నెంబర్ 12771) రైళ్లు ఇకపై జమ్మికుంటలో ఆగనున్నాయి. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నుండి హజ్రత్ నిజాముద్దీన్ బయలుదేరే రైలు అర్ధరాత్రి 1.34 నిమిషాలకు జమ్మికుంటకు చేరుకుంటుంది. ఒక నిమిషం తరువాత జమ్మికుంట నుండి బయలుదేరుతుంది. తిరిగి హజ్రత్ నిజాముద్దీన్ నుండి హైదరాబాద్ వెళ్లే రైలు రాత్రి 11.19 గంటలకు జమ్మికుంటలో ఆగుతుంది. ఒక నిమిషం తరువాత తిరిగి హైదరాబాద్ బయలుదేరుతుది. అట్లాగే సికింద్రాబాద్ నుండి రాయపూర్ వెళ్లే రైలు రాత్రి 1.04 నిమిషాలకు జమ్మికుంటలో ఆగుతుంది. ఒక నిమిషం తరువాత రాయపూర్ బయలుదేరుతుంది. ఈ మూడు రైళ్లు ఏ రోజు నుండి జమ్మికుంటలో ఆగుతాయనే విషయాన్ని ఒకటి, రెండ్రోజుల్లో దక్షిణ మధ్య రైల్వే శాఖ నోటిఫికేషన్ జారీ చేయనుంది. వాస్తవానికి గతంలో ఈ రైలు ఎక్స్ ప్రెస్ జమ్మికుంటలో ఆపేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు గత కొన్నేళ్లుగా కోరుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పలుమార్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. సాధ్యాసాధ్యాలపై రైల్వే శాఖ ఉన్నతాధికారులతో చర్చించారు. రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో స్వయంగా మాట్లాడారు. తప్పనిసరిగా జమ్మికుంటలో ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రైల్వేశాఖ తాజాగా ఈ మూడు రైళ్లను జమ్మికుంటలో ఆపాలని నిర్ణయిస్తూ కేంద్ర మంత్రి కార్యాలయానికి సమాచారమిచ్చారు. రైల్వే శాఖ నిర్ణయంపట్ల బండి సంజయ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైల్వే శాఖ అధికారులకు క్రుతజతలు చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రయాణీకులకు ఎంతో ప్రయోజనం కలుగనుందని పేర్కొన్నారు. మరోవైపు జమ్మికుంట మీదుగా ఆయా ప్రాంతాలకు ప్రయాణించే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు బండి సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు చెబుతూ ఫోన్లు చేస్తుండటం గమనార్హం.




# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను గెలిపించే బాధ్యత నాది

## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్





స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత నాదని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారము కరీంనగర్ జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందద్రావు కు స్వాగతం పలికిన అనంతరం పార్లమెంటు స్థాయిలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీజేపీ స్టేట్ చీఫ్ ఎన్.రామ చంద్రరావు పార్టీకి చేసిన సేవలు, త్యాగాలు, ప్రజల కోసం చేసిన పోరాటాలు అనేకం. కష్టపడి పనిచేస్తే పదవులు దక్కుతాయనడానికి రామ చంద్రరావు ఉదాహరణ. ఎంతో మంది కార్యకర్తలు అరెస్టైతే కోర్టుల్లో వాదించి వారిని విడిపించిన నాయకుడు రామచంద్రరావు. బీజేపీలో అద్భుతమైన లీగల్ టీం ఉంది. కాంగ్రెస్ కు సరైన లీగల్ టీం లేదు కాబట్టే అన్నింట్లోనూ ఫెయిలవుతున్నారు. రామచంద్రరావు అధ్యక్షుడు కావడం కార్యకర్తల్లో విశ్వాసం ఏర్పడింది. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా రామచంద్రరావు నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం. రామచంద్రావు ఆధ్వర్యంలో గొల్లకొండ కోటపై కాషాయ జెండా ఎగరేయడం తథ్యం. బీఆర్ఎస్ పార్టీ పేరెత్తితే జనం అసహ్యించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీతో కుమ్మక్కై వత్తాసు పలుకుతున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లను గెలిపించి రామచంద్రరావుకు అప్పగిస్తా. పోటీ చేసే అభ్యర్థులను గెలిపించే బాధ్యత నాది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సింబల్ పై పోటీ చేసే బీజేపీ అభ్యర్థులను గెలిపించండి. ఏ గ్రామంలోనైతే బీజేపీ అభ్యర్థిని ఎంపీటీసీగా గెలిపించుకుంటారో... ఆ గ్రామానికి 5 లక్షల రూపాయలు ఇస్తా. ఏ మండలంలోనైతే బీజేపీ అభ్యర్థిని జడ్పీటీసీని గెలిపించుకుంటారో ఆ మండలానికి 10 లక్షలు ఇస్తా. దీంతోపాటు మొన్నటి దాకా సర్కార్ స్కూళ్లలో చదివే టెన్త్ క్లాస్ విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసినం. బీజేపీని గెలిపించిన వెంటనే 9వ తరగతి విద్యార్థులకు కూడా త్వరలోనే సైకిళ్లను ఇస్తా. మోదీ బర్త్ డే కానుకగా వాటిని పంపిణీ చేస్తా. వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే 1 నుండి 6వ తరగతి చదివే విద్యార్థులందరికీ మోదీ కిట్స్ ఇస్తా.తెలంగాణలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయి. 20 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క పైసా ఇయ్యని ప్రభుత్వం ఈ దేశంలో తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుంది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో సర్పంచులు చేసిన పనులకు కూడా బిల్లులు ఇవ్వకుండా మోసం చేసింది. కేంద్ర నిధుల కోసమే స్థానిక సంస్థలు నిర్వహించాలనుకుంటున్నారు. ఆ నిధులను దొబ్బి పోవడానికే సీఎం ఈ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మోదీ నిధులిస్తున్నారు కాబట్టి ఆయన వారసులుగా పోటీ చేస్తున్న బీజేపీ కార్యకర్తలను గెలిపించాలని ప్రజలను కోరుతున్నా.ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చే లేదు. ఇండ్లు లేక జనం అల్లాడుతున్నరు. కేంద్ర నిధులు దారి మళ్లుతున్నాయి. 6 గ్యారంటీలపై చర్చ లేదు. ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు లేక విద్యార్థులు అల్లాడుతున్నరు. ఆరోగ్యశ్రీ సేవలు బంద్ అయి రోగులు బాధ పడుతున్నరు. ఉద్యోగులు అనేక సమస్యలతో బాధపడుతున్నరు. వీటిపై అసలు అసెంబ్లీలో చర్చలే జరగడం లేదు. ప్రజా సమస్యలపై చర్చించకుండా ప్రజల దారి మళ్లించేందుకు అసెంబ్లీలో కాళేశ్వరం పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలాడు తున్నాయి. ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం. కేసీఆర్ సొంత బిడ్డ కేసీఆర్ కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అన్నారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణ జరపాలని మొట్టమొదట డిమాండ్ చేసింది నేనే. 20 నెలలుగా విచారణ చేయకుండా కేసును నీరుగార్చిన చరిత్ర కాంగ్రెస్ దే. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికతో సంబంధం లేకుండా ఎందుకు సీబీఐ విచారణ జరపాలని లేఖ రాయడం లేదు? కాళేశ్వరంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు, అధికారుల ఇండ్లపై దాడుల్లో వందల, వేల కోట్ల రూపాయల ఆస్తులు బయటపడ్డాయి... జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై చర్యలేవి? యాక్షన్ టేకెన్ రిపోర్ట్(ఏటీఆర్) ఏది? సీబీఐకి ఇచ్చి చేతులు దులుపుకుని కోర్టులో సరైన వాదనలు విన్పించకుండా కేసును నీరుగార్చి కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాలనే కుట్రలు చేస్తారా? కాళేశ్వరంపై వాదనలు విన్పించడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలైమంది. కాళేశ్వరం అవినీతి, అక్రమాలపై నేరుగా ఆధారాలు చూపుతూ సీబీఐ విచారణ కోసం లేఖ రాస్తే హైకోర్టులో కేసీఆర్ కు రిలీఫ్ వచ్చేదే కాదు... అట్లా రాయకుండా రెండేండ్లుగా ఎందుకు జాప్యం చేసి కేసును నీరుగార్చారు. ఏదేమైనా కాళేశ్వరం స్కాం బాధ్యులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంపైనా జస్టిస్ మదన్ బి.లోకుర్ కమిషన్ నివేదిక ఇచ్చింది కదా? ఆ రిపోర్ట్ పై ఇప్పటిదాకా ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఆ రిపోర్ట్ ను ఎందుకు దాచిపెట్టారు? బీఆర్ఎస్ నుండి ఎన్ని పైసలు తీసుకున్నరు?.. సీబీఐ జరపాలని లేఖ ఎందుకు రాయడం లేదు? కోర్టు ఎక్కడా ఈ స్కాంపై సీబీఐ విచారణ వద్దని చెప్పలేదు కదా?గొర్రెల స్కాంలో సూత్రధారులపై చర్యలేవి? వందల కోట్ల అవినీతి బయటపడ్డా ఇంకా ఎందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదు? వాళ్లను కాపాడుతున్నందుకు ఎన్ని వందల కోట్ల ముడుపులు ముట్టాయి? సీబీఐ విచారణ ఎందుకు జరిపి ప్రజాధనాన్ని దోచుకున్న దొంగలను ఎందుకు జైలుకు పంపడం లేదు? వాళ్ల ఆస్తులను ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదు?ఫార్ములా ఈ రేస్ స్కాం పేరుతో ప్రతిసారి ట్విట్టర్ టిల్లును విచారణకు పిలిచి డ్రామాలాడుతున్నారే తప్ప చర్యలేవి? తప్పు జరిగిందని, అవినీతి జరిగిందని మీరే అనేకసార్లు చెప్పారు కదా? ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఈ స్కాంలో విదేశీ సంస్థ పాత్ర ఉంది కదా? మరి ఈ కేసును సీబీఐ విచారణ ఎందుకు ఇవ్వడం లేదు? ఫోన్ ట్యాపింగ్ కేసును డైలీ సీరియల్ లా రెండేండ్ల నుండి ఎందుకు డ్రామాలాడుతున్నట్లు? పెద్దాయన (కేసీఆర్) చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని రాధాకిషన్ రావు వాంగ్మూలమిచ్చారు కదా? తండ్రీ కొడుకు కలిసి వేల కుటుంబాల జీవితాలను నాశనం చేశారు కదా? మరి వాళ్లపై చర్యలేవి? ఈ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థలు, విదేశీ సంస్థలు ఇమిడి ఉన్నాయి కదా? కేంద్ర పెద్దల, జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు మీరే చెప్పారు కదా? మరి ఈ కేసును సీబీఐకి ఎందుకు ఇవ్వడం లేదు? విదేశాల నుండి నువ్వ రాకపోతే ప్రభాకర్ రావు ఆస్తులు జప్తు చేస్తామని కోర్టులో వాదించిన ప్రభుత్వం ప్రభాకర్ రావు వచ్చాక ఎందుకు వదిలేసినట్లు? ఇన్ని స్కాంలు జరిగితే విచారణ చేయకుండా, కాళేశ్వరం అంశాన్ని దారి మళ్లించడానికి కాంగ్రెస్ లోని కొందరు నాయకులు బీఆర్ఎస్ తో కుమ్మక్కై కవిత అంశాన్ని తెరమీదకు తెచ్చి పార్టీ అంతర్గత అంశంపై చర్చ జరిగేలా చేస్తున్నారు... ప్రజలకు కావాల్సింది ఇవా? వాళ్ల సమస్యలు పరిష్కారంపై దృష్టి పెట్టకుండా, బీఆర్ఎస్ స్కాంలపై విచారణ జరిపి దోషులను జైలుకు పంపకుండా కవిత పేరుతో డ్రామాలాడుతున్నారు. ఈ డ్రామాలతోనే స్థానిక సంస్థల్లో పోటీ చేసి గెలవాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ చూస్తున్నాయి.కాళేశ్వరం స్కాంపై సీబీఐ విచారణ చేసేందుకు సిద్ధమైందని తెలిసింది. వెంటనే ఆ స్కాంకు సంబంధించిన ఆధారాలు సీబీఐకి అందించాలి. అట్లా కాకుండా బీఆర్ఎస్ ను కాపాడేందుకు కావాలనే కోర్టులో బలహీన వాదనలు చేయడం సరికాదు.. అందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలపై రామ చంద్రరావు ఆధ్వర్యంలో గల్లీగల్లీలో ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నాం..

# ప్రపంచస్థాయి పర్యాటకంగా ఏపి

టెంపుల్ టౌన్స్‌లో స్టేట్‌హోమ్‌లకు ప్రోత్సాహం

పర్యాటక ప్రాంతాల్లో నిరంతరంగా కార్యక్రమాలు

పర్యాటక అభివృద్దిపై సమీక్షలో సిఎం చంద్రబాబు



అమరావతి,సెప్టెంబర్3(సమయజ్యోతి):-

టెంపుల్ టౌన్స్‌లో హోమ్ స్టేలను ప్రోత్సహించాలని, ముఖ్యంగా తిరుపతితో పాటు– ఇతర ప్రముఖ దేవాలయాల పట్టణాల్లో వీటిపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కోనసీమలో గ్రామీణ వాతావరణం అనుభూతి చెందేలా హోమ్ స్టేలను అభివృద్ధి చేయాలని, ఎన్‌ఆర్‌ఐలు కూడా ఇందులో పెట్టుబడులు పెట్టేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ హోమ్ స్టేలు అన్నీ అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండేలా చూడాలన్నారు. బుధవారం సచివాలయంలో పర్యాటక శాఖపై సీఎం సమీక్షించారు. విశాఖ, విజయవాడ, అమరావతి, తిరుపతి, అనంతపురం, కర్నూలు ఇలా వేర్వేరు ప్రాంతాల్లో నిరంతరం ఏదోక టూరిజం ఈవెంట్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకోసం గదుల నిర్మాణం, నూతన ప్రాజెక్టులు, పర్యాటక ఉత్సవాల నిర్వహణ వంటి అంశాలపై దృష్టి సారించాలని సీఎం చెప్పారు. నిర్దేశిరచిన గడువులోగా వేర్వేరు పర్యాటక ప్రాంతాల్లో బస కోసం హోటల్ గదులను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. 2026 మార్చి నాటికి రాష్ట్రంలో 10 వేల గదులు అందుబాటు–లోకి రావాలని సీఎం సూచించారు. అలాగే 2029 నాటికి 50 వేల గదుల లక్ష్యాన్ని కూడా చేరుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో పర్యాటక ప్రాజెక్టులు చేపట్టేందుకు స్థలాలను గుర్తించాలని సీఎం ఆదేశించారు. పోర్టులకు అనుసంధానంగా పారిశ్రామిక ప్రాంతాలు, టౌన్ షిప్ లతో పాటు– పర్యాటకంగానూ అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. అనంతపురంలో డిస్నీ వరల్డ్ సిటీ– ఏర్పాటు– చేసేందుకు ఆ సంస్థ ప్రతినిధుల్ని సంప్రదించాలని అధికారులకు సీఎం చెప్పారు. కొండపల్లి ఖిల్లా లాంటి ప్రాజెక్టులను దత్తత తీసుకునేలా ప్రైవేటు– భాగస్వాములను గుర్తించాలన్నారు. ఉండవల్లి గుహల వద్ద లైట్ అండ్ సౌండ్ షో ఏర్పాటు–తో పాటు–, చింతపల్లిలో ఎకో టూరిజం, కుప్పంలో ఏనుగుల సఫారీ, విశాఖలో డాల్ఫిన్ షో వంటి ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వివిధ పథకాల కింద రాష్ట్రంలో చేపట్టిన పర్యాటక ప్రాజెక్టుల పురోగతిపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. స్వదేశ్ దర్శన్ పథకం కింద బొర్రా గుహలు, అరకు, లంబసింగిలో పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం చెప్పారు. సూర్య లంక బీచ్ ఎక్స్ పీరియన్స్ ప్రాజెక్టు పనులను రూ.97 కోట్లతో చేపట్టామని.. 2026 జూన్ నాటికి ఈ ప్రాజెక్టు సిద్ధం అవుతుందని వెల్లడించారు. ప్రసాద్ పథకం కింద సింహాచలం, అన్నవరం దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనులపైనా సీఎం ఆరా తీశారు. గండికోట టెంట్ సిటీ–ని వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తైడ, అరకు, గండికోట, సూర్యలంక, బ్రిడ్జిలంక, లంబసింగి వంటి ప్రాంతాల్లో టెంట్ సిటీలను ఏర్పాటు– చేయాలని సూచించారు.

# 200 కోట్ల యూరియా స్కామ్

## చంద్రబాబు ప్రభుత్వంపై కాకాణి ఫైర్

నెల్లూరు,సెప్టెంబర్3(సమయజ్యోతి):

యూరియా పేరుతో భారీ స్కామ్ జరిగింది.. రెండు వందల కోట్ల మేర చేతులు మారాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు.. నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన. చంద్రబాబు మాటలు ప్రకటనలకే పరిమితం .. యూరియా కొరత ఉండదని రైతులు ఆందోళనలు చేస్తున్నా.. చర్యలు శున్యం అన్నారు.. క్షేత్రస్థాయిలో యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. రైతులు ఎదుర్కొంటు-న్న సమస్యలు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి క్యాజువల్ గా అనిపిస్తుందని మండిపడ్డారు.. యూరియా కోసం రైతులు క్యూలో నిలబడితే తప్పేంటని అవమానకరంగా అచ్చెన్నాయుడు మాట్లాడటం దారుణం అన్నారు.. రైతు ప్రయోజనాలను పణంగా పెట్టి ప్రైవేట్ డీలర్లకు యూరియా ఎందుకు ఇస్తున్నారు..? అని ప్రశ్నించారు.. బ్లాక్ మార్కెట్ ను నియంత్రించకపోవడంలో ఆంతర్యం ఏంటని నిలదీశారు.. యూరియా పేరుతో భారీ స్కాం జరిగింది.. రెండు వందల కోట్ల మేర చేతులు మారాయని ఆరోపించారు.. 270కి రావాల్సిన బస్తా యూరియా.. 400 నుంచి 600 ధర పలుకుతుంది.. రైతులకు యూరియా అందించడంలో సీఎం చంద్రబాబు విఫలమయ్యారని ఫైర్ అయ్యారు.. ఈ పరిస్థితిపై చంద్రబాబు నాయుడు ప్రజలకు సమాధానం చెప్పి తీరాలన్నారు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి.

# మిధున్ రెడ్డిని దోషిగా ప్రచారం

## ఇంతకన్నా దుర్మార్గం మరోటి లేదు

## జైలులో ఎంపిని కలిసిన ధర్మాన

రాజమండ్రి,సెప్టెంబర్3(సమయజ్యోతి):

రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న ఎంపీ మిధున రెడ్డిని దోషిగా ప్రచారం చేయడాన్ని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు తీవ్రంగా ఖండించారు. రిమాండ్‌లో ఉన్న వ్యక్తిని దోషిగా పరిగణించి, ఆరోపణలు చేయకూడదని హితవు పలికారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న ఎంపీ మిధున్ రెడ్డిని ములాఖాత్ లో కలిసి వచ్చిన ధర్మాన ప్రసాదరావు మీడియాతో మాట్లాడుతూ మిధున్ రెడ్డిని దోషిగా పోలీసులు అధికారులు, రాజకీయ నాయకులు నిర్ధారించకూడదని హితవు పలికారు. ప్రత్యర్థులు అందరినీ దోషులుగా చూపించాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ధర్మాన ప్రసాదరావు ఆరోపించారు. మిధున్ రెడ్డికి బెయిల్ వస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. మిథున్ రెడ్డికి రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాయకులు అరెస్టులు రాజకీయాల్లో సహజమేనని అన్నారు. బెయిల్ రాకుండా చేయడం కోసమే ఛార్జ్ షీట్ వేయట్లేదని విమర్శించారు. ములాఖాత్ కు వెళ్ళిన ఆలూరు ఎమ్మెల్యే బి విరుపాక్షి మీడియాతో మాట్లాడుతూ. చంద్రబాబును జైలుకు పంపామనే కక్షతోటే మిథున్ రెడ్డిని జైలుకు పంపారని వ్యాఖ్యానించారు. ఇది కక్షపూరిత చర్య. అంటూ. మండిపడ్డారు. లిక్కర్ స్కామ్ తో తనకు ఏ విధమైన సంబంధం లేదని మిథున్ రెడ్డి చెప్పారని అన్నారు. జనసేన నాయకులు మహిళలపై దాడులకు పాల్పడుతున్న పట్టించు కోవడంలేదని అన్నారు. చంద్రబాబుకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

# రాజధానిలో ఉద్యోగుల నివాసాలు

## పరిశీలించిన మంత్రి నారాయణ

అమరావతి,సెప్టెంబర్3(సమయజ్యోతి):

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం నేలపాడులో నిర్మాణంలో ఉన్న నాలుగవ తరగతి, గెజిటెడ్ అధికారుల గృహసముదాయాల నిర్మాణ పురోగతిని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి నారాయణ బుధవారం పరిశీలించారు. ఇనుప నిచ్చెన మీదుగా బిల్డింగ్ పైకి చేరుకొని స్లాబ్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నిర్మాణ సంస్థల ప్రతినిధులు, ఇంజినీర్లతో పనుల పురోగతి గురించి మాట్లాడారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. అమరావతి నిర్మాణంలో 13 వేల మంది కార్మికులు ప్రస్తుతం పని చేస్తున్నారని, మరికొంత మంది వచ్చే అవకాశం ఉందని అన్నారు.
అధికారుల కోసం ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని, 720 ఫ్లాట్లు-సిద్ధమవుతున్నాయని చెప్పారు. కొన్ని ఫ్లాట్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని,మరికొన్ని నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. నవంబర్ చివరకు నిర్మాణాలు పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. అన్ని నిర్మాణాలు పూర్తయిన తర్వాతే అధికారులకు భవనాలు అందచేస్తామన్నారు. రాజధానిపై కొందరు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, అమరావతి గ్రాఫిక్స్ అంటే ప్రజలు క్షమించరని అన్నారు. అమరావతి చాలా సేఫ్ సిటీ-.. అనుమానం లేదన్నారు. అబద్ధాలు చెప్పేవారు రాజధానికి వచ్చి నిర్మాణాల పురోగతిని చూడాలన్నారు. ఎవరెన్ని చెప్పినా చెప్పిన మాట ప్రకారం మూడేళ్ళలో రాజధానిని నిర్మిస్తామన్నారు.



# యూరియా కొరత తీర్చడంలో విఫలం

## లోకేశ్ తీరుపై మండిపడ్డ అంబటి

గుంటూరు,సెప్టెంబర్3(సమయజ్యోతి):

యూరియా కొరతపై మాజీ మంత్రి అంబంటి రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. లోకేష్ ఒక ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీని తయారు చేశాడని ఆయన ఆరోపించారు. వైయస్సార్ వర్ధంతి సందర్భంగా విజయమ్మను జగన్ అవమానించారంటూ విషప్రచారం చేయించారు. జగన్ వ్యక్తిత్వ హసనానికి లోకేష్ పాల్పడుతున్నాడని విమర్శించారు. లోకేష్ కు సొంత దమ్ము లేకపోయినా.. ముఖ్య మంత్రి కొడుకు కాబట్టి రాజకీయం చేస్తున్నాడు. జగన్ సొంత పార్టీ పెట్టి రాజకీయం చేస్తున్నారు. చంద్రబాబును కలవాలంటే లోకేష్ అపాయింట్‌మెంట్ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.లోకేష్ శని, ఆదివారాలు ఎక్కడికి వెళ్తున్నాడో త్వరలో చెప్తానన్నారు. లోకేష్ సంస్కార హీనుడని.. జూనియర్ ఎన్టీఆర్ తల్లిని తిట్టించాడన్నారు. జూనియర్ ఎన్టీఆర్ కు భవిష్యత్తులో తనకు పోటీ వస్తాడని లోకేష్ భయపడుతున్నాడు. రాష్ట్రంలో యూరియా దొరక్క రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి యూరియా కొరతే లేదంటు-న్నారు. గ్రామాల్లో కొచ్చి చూస్తే యూరియా లేక రైతులు ఎలా ఇబ్బంది పడుతున్నారు వాస్తవాలు తెలుస్తాయన్నారు.జగన్ పిలుపుమేరకు ఈనెల తొమ్మిదిన రైతులతో కలిసి ఆర్డీఓ కార్యాలయాల ముందు యూరియా కొరతపై

# యూరియా ఎందుకు దొరకడం లేదో చెప్పండి

## చంద్రబాబు ఉంటే కరువు లేదంటే..అదంటే అతివృష్టి

## సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదు - కూటమి ప్రభుత్వంపై బొత్స విసుర్లు

కాకినాడ,సెప్టెంబర్3(సమయజ్యోతి):

ఊగిపోయి మాట్లాడావు కదా.. ఇప్పుడు ఏమైంది నీ పౌరుషం పవన్ అని శాసన మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యానారాయణ ప్రశ్నించారు. కాకినాడలో బొత్స మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతులను పట్టించుకునేవారే లేకుండాపోయారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఒక బస్తా యూరియా కోసం రైతులు నానా అగచాట్లు- పడుతున్నారు. వ్యవసాయం దండగ,లాభంలేదని చంద్రబాబు బుర్రలో ఉంది. చంద్రబాబు అధికారంలో ఉంటే అతివృష్టి లేకపోతే అనావృష్టి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యూరియా ఎందుకు దొరుకుంతుంది? కూటమి అధికారంలో ఉన్న ఏపీలో యూరియా ఎందుకు దొరకడం లేదు. 9వ తేదీన రైతు సంఘాలతో కలిసి ఉద్యమిస్తాం. ఆర్డీవో ఆఫీసుల్లో వినతి పత్రాలు ఇస్తాం అని బొత్స అన్నారు. 32మంది బలిదానాలతో విశాఖ ఉక్కు పరిశ్రమ వచ్చింది. విశాఖ ఉక్కుపై ప్రజల్ని చైతన్య పరుస్తాం. విశాఖ ఉక్కుకోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. విశాఖ ఉక్కు గురించి సీఎం,డిప్యూటీ-సీఎం ఎందుకు మాట్లాడరు. పవన్ కల్యాణ్ ఉగిపోయి మాట్లాడావు కదా.. ఏమైందీ మీ పౌరుషం. ఎన్నికలకు పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన వాళ్లు ఇప్పుడు ఏమయ్యారు. విశాఖ ఉక్కుపై ప్రభుత్వ భవిష్యత్తు కార్యచరణ ఏంటీ-? పవన్.. మీరు ఉప్పు కారం తినడం లేదా?. ప్రధాని మోదీతో విశాఖ ఉక్కు గురించి చంద్రబాబు ఏం మాట్లాడారు. 15నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.2లక్షల కోట్లు-అప్పు చేసిందని వ్యాఖ్యానించారు. 15 నెలలు గడిచిన సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం తెలిసి మాట్లాడుతున్నారా? తెలియక మాట్లాడుతున్నారా? అంటూ బొత్స మండిపడ్డారు. దమ్ములు గురించి మాట్లాడటానికి ఇవి మల్ల యుద్ధాలు కాదని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష



హోదా ఇవ్వండి..అసెంబ్లీ లో తేల్చుకుంటామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 నెలల్లో రెండు లక్షలు కోట్లు-అప్పులు తెచ్చారని.. ఈ విషయం వాస్తవం కాకపోతే.. వెంటనే బయట పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతిలో తీసుకుని అక్రమంగా అరెస్ట్ లు చేస్తున్నారని ఆరోపించారు. 2029లో వైసీపీ అధికారంలోకి వస్తుందని.. మళ్లీ జగన్ సీఎం అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీరు ఎప్పటికప్పుడు ఎండగడుతామని బొత్స అన్నారు.

# మరోమారు పెద్దారెడ్డి రాకకు అడ్డంకి

## తాడిపత్రిలో గోడౌన్ ప్రారంభంతో జనసమీకరణ-జెసి ప్రభాకర్ రెడ్డి కొత్త ఎత్తులతో పెద్దరెడ్డికి ఇక్కట్లు

అనంతపురం,సెప్టెంబర్3(సమయజ్యోతి):

మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం తాడిపత్రికి వచ్చేందుకు ఏర్పాట్లు- చేసుకున్నారు. సుప్రీం కోర్టు అనుమతి ఉన్నందున ఇక తనకు అడ్డు చెప్పవద్దని ఆయన పోలీసులను కోరినట్లు- తెలిసింది. ఈ విషయం తెలిగాయనే మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఎప్పటిలాగే తన ఏర్పాట్లు- తాను ప్రారంభించారు. మార్కెట్ యార్డులో గోడౌన్ ను బుధవారం ప్రారంభిస్తున్నామని, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. దీంతో పట్టణంలో మరోమారు టెన్షన్ వాతావరణం నెలకొంది. వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవం సందర్భంగా మూడు రోజుల క్రితం పట్టణంలో ఘర్షణ జరిగింది. టీడీపీకి చెందిన జేసీ ప్రభాకర్ రెడ్డి, కాకర్ల రంగనాథ్ వర్గీయులు పరస్పరం దాడులు చేసుకున్నారు. ఇప్పుడు పెద్దారెడ్డి వచ్చేందుకు సిద్ధం కావడంతో పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. పెద్దారెడ్డి తాడిపత్రివైపు వచ్చిన ప్రతిసారీ పోలీసులు అడ్డుకుంటున్నారు. శాంతి భద్రతల సమస్య తలెత్తుతుందని తిప్పి పంపుతున్నారు. దీంతో ఆయన అనంతపురానికి లేదా తిమ్మంపల్లికి పరిమితమౌతున్నారు. కోర్టుల అనుమతి తెచ్చుకున్నా తాడిపత్రిలో అడుగుపెట్టడం ఆయనకు సాధ్యం కాలేదు. ఇన్నాళ్లూ 'రానిచ్చేది లేదు..' అని ఖరాకండిగా చెబుతూ వచ్చిన జేసీ ప్రభాకర్ రెడ్డి. ఇప్పుడు కొత్త పల్లవి అందుకున్నారు. 'నేను కాదు.. ప్రజలు అడ్డుకుంటున్నారు'.. అని అంటున్నారు. పెద్దారెడ్డి వస్తానన్న ప్రతిసారీ ఏదో ఒక కార్యక్రమం పేరిట తన అనుచరగణాన్ని తాడిపత్రికి రప్పించుకుంటున్నారు. ఈ వ్యవహారం పోలీసులకు తలనొప్పిగా మారింది. 2024 ఎన్నికల సమయంలో వైసీపీ, టీడీపీ వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. దీంతో కేసులు నమోదు చేసిన పోలీసులు రెండు పార్టీల ముఖ్య నాయకులను మూడు నెలలపాటు- తాడిపత్రి నుంచి బహిష్కరించారు. కౌంటింగ్ పూర్తి అయిన మూడు నెలల తరువాత జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అశ్మిత్ రెడ్డి తాడిపత్రికి వచ్చారు. కానీ పెద్దారెడ్డి మాత్రం అడుగుపెట్టడం లేదు. పలుమార్లు కోర్టును ఆశ్రయించి, అనుమతి పొందారు. కానీ శాంతిభద్రతల సమస్య పేరిట పోలీసులు అడ్డుకుంటు-న్నారు. ఇటీ-వల పోలీసులే వెంట ఉండి తాడిపత్రికి వంపాలని కోర్టు ఆదేశించింది. అదే రోజు అనంతపురం రోడ్డులోని ÷-లపై ఓవర్ బ్రిడ్జి వద్ద శివుడి విగ్రహావిష్కరణ పేరిట జేసీ ప్రభాకర్ రెడ్డి తన అనుచరగణాన్ని మోహరించారు. తాజాగా గోడౌన్ ప్రారంభోత్సవం పేరిట అందరినీ తాడిపత్రికి రమ్మన్నారు. గడిచిన 18 నెలలుగా టామ్ అండ్ జెర్రీ గేమ్‌ను తలపించేలా ఇదే తంతు కొనసాగుతోంది.తాడిపత్రికి రావద్దని పెద్దారెడ్డిని పోలీసులు కోరినట్లు-తెలిసింది. పట్టణ సీఐ సాయిప్రసాద్ సెలవులో ఉన్నారు. రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి ఇన్చార్జిగా ఉన్నారు. పెద్దారెడ్డి వస్తే శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, టౌన్, రూరల్ ప్రాంతాలలో ఇరువర్గాలను కట్టడి చేయడం సాధ్యం కాదని పోలీసులు ఆందోళన చెందుతున్నారు. రూరల్ సీఐకి రెండు బాధ్యతలు ఇబ్బందికరంగా ఉన్నాయని, ఇతరులకు పట్టణ బాధ్యతలు అప్పగించాలన్న ఆలోచనలో ఉన్నతాధికారులు ఉన్నట్లు- తెలిసింది. అంతవరకూ తాడిపత్రికి రావద్దని పెద్దారెడ్డిని పోలీసులు కోరినట్లు-తెలిసింది. దీనికి ఆయన ఒప్పుకోలేదని సమాచారం. తనకు సుప్రీం కోర్టు అనుమతి ఉందని, ప్రతిసారీ అడ్డుకోవడం సరికాదని అన్నట్లు- సమాచారం. 'మీరు ఎప్పుడు. వెళ్లమంటే అప్పుడే వెళతా. కానీ మీరు ప్రతి సారీ అడ్డుకుంటు-న్నారు. ఫలానా రోజు అనుమతిస్తామని లిఖితపూర్వకంగా ఇవ్వండి. అప్పుడే మీ మాటలు నమ్ముతా..' అని పెద్దారెడ్డి అన్నట్లు- తెలిసింది.

# ఓటేస్తే భవిష్యత్‌కు గ్యారెంటీ అన్నారు

## యూరియా బస్తా కూడా ఇవ్వలేక పోతున్నారు

## రెండేళ్లుగా రైతులకు వరుస ఎరువుల కష్టాలు

## ఉల్లి ధరలు పతనమైనా పట్టించుకోవడం లేదు

## మార్కెట్ స్థిరీకరణ డబ్బులు ఏం చేశారు

## ఎక్స్ వేదికగా జగన్ విమర్శలు

అమరావతి,సెప్టెంబర్3(సమయజ్యోతి):

చంద్రబాబూ.. మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ- అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు.. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా అంటూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కొరత, రైతుల అవస్థలపై ఆయన ట్వీట్ చేస్తూ.. చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు. మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు- రైతులకు ఎరువుల కష్టాలే. బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణ పరిస్థితిని ఎందుకు తీసుకొచ్చారు? మరో వైపు తాజాగా ఉల్లి, చీనీ, మినుము ధరలు కూడా పతనమై రైతులు లబోదిబో మంటున్నారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా మీలో కనీసం చలనం లేదు చంద్రబాబూ? అన్నారు. ఏటా ఏ సీజన్‌లో ఎంత విస్తీర్ణంలో పంటలు సాగవుతాయి, ఎరువులు ఎంత పంపిణీ చేయాలన్నదానిపై ప్రతిఏటా ప్రభుత్వంలో జరిగే కసరత్తే కదా. మరి యూరియా సమస్య ఎందుకు వచ్చింది? ఐదేళ్ల మా పాలనలో ఇలాంటి సమస్య ఎప్పుడూ లేదన్నది వాస్తవం కాదా? ఇవాళ మీరు వైఫల్యం చెందారంటే ప్రభుత్వం అనేది సరిగ్గా పనిచేయడంలేదనే కదా అర్థం' అంటూ వైఎస్ జగన్ నిలదీశారు. ప్రభుత్వం నుంచి కిందకు వెళ్లిన ఎరువులను మీ పార్టీ నాయకులే దారి మళ్లించి అధిక ధరకు అమ్ముకుంటు-న్నారు. మరో వైపు ప్రైవేటు-వ్యాపారులు నల్లబజారుకు తరలించి, వాటిని బ్లాక్ చేసి, బస్తా యూరియా రేటు- రూ.267లు అయితే, దీనికి మరో రూ.200లు అధికంగా అమ్ముకుంటు-న్నారు. అక్రమ నిల్వలపై తనిఖీల్లేవు, ఎవ్వరిమీదా చర్యల్లేవు. ఆఈ÷ూలకు, ఇఔలకు సరైన కేటాయింపులు లేవు. దీనికి కారకులు మీరేకదా చంద్రబాబూ.. మా హయాంలో ఆర్‌బికెల 12 లక్షల టన్నుల ఎరువులను రైతుల వద్దకే స్లప్లైచేశాం. మార్కెట్ రేటు- కన్నా రూ.50ల తక్కువ రేటుకు రైతుకు అందించగలిగాం. మీరెందుకు ఆపని చేయలేకపోతున్నారు చంద్రబాబుగారూ? ఎందుకంటే బ్లాక్ మార్కెట్‌ల నుంచి మీ కొచ్చే కమీషన్లకోసం కాదా?అన్నారు. మరో వైపు పంటలకు గిట్టుబాటు ధరలు రాక రైతులు లబోదిబోమంటున్నారు. వరుసగా పంటల ధరలు పతనమవుతున్నా, ఈ రెండేళ్లలో వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జ, రాగులు, అరటి, చీనీ, కోకో, పొగాకు ధరలు పడిపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా, చిత్తశుద్ధితో ఏరోజూ రైతును ఆదుకోలేదు. క్వింటా ఉల్లి సగటున క్వింటాలుకు రూ.400-500లకు క్షీణించినా పట్టించుకునే నాథుడే లేదు. మరోవైపు ఇదే ఉల్లిని బహిరంగ మార్కెట్లో కిలో రూ.35లకు పైగా అమ్ముతున్నారు. మా ప్రభుత్వ హయాంలో ఉల్లి క్వింటా రూ.4వేల నుంచి రూ.12వేలు అమ్ముడయ్యేది. అంటే కేజీ రూ.40 నుంచి, రూ.120 దాకా రైతులు



అమ్ముకున్నారు. ధరలు పతనమైనప్పుడు మా హయాంలో ప్రభుత్వమే జోక్యంచేసుకుని గిట్టు-బాటు- ధరలు కల్పించింది. మా ఐదేళ్ల కాలంలో, రైతులకు ఇలాంటి కష్టకాలం వచ్చినప్పుడు, 9,025 టన్నులను ఉల్లిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు తోడుగా నిలబడ్డాం. చీనీ ధర కూడా ఇప్పుడు మీ హయాంలో పడిపోయి టన్ను రూ.6వేల నుంచి రూ.12వేలు మాత్రమే పలుకుతోంది. మా హయాంలో టన్నుకు కనిష్టంగా రూ.30 వేలు, గరిష్టంగా రూ.1లక్ష ధర రైతులకు లభించింది. కోవిడ్‌లాంటి మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసిన సమయంలో రైతుల వద్ద చీనీ పంట ఉండిపోతే, ప్రభుత్వమే కొనుగోలు చేసి, ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టి ఒక ప్రభుత్వంగా రైతులను ఆదుకోవడానికి అన్నిరకాలుగా చర్యలు తీసుకున్నాం. ఇప్పుడు ఇంత సంక్షోభం వచ్చినా చంద్రబాబుగారూ మీరు పట్టించుకోవడంలేదు. నిద్ర నటించేవాళ్లని ఎవరైనా లేపగలరా?‘ అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. మేం ఏర్పాటు- చేసిన ధరలస్థిరీకరణ నిధికి ఎగనామం పెట్టారు. దీనికింద రూ.7,802 కోట్లు- ఖర్చుచేసి మేం రైతులకు తోడుగా నిలబడితే మీరు ఆ విధానానికి మంగళం పాడారు. మీకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ- అన్నారు. కాని, రైతులకు గతంలో సులభంగా దొరికే బస్తా యూరియా కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వాన్ని నడుపుతారా? మీరు అధికారంలోకి వచ్చింది మొదలు వరుసగా ఈ రెండేళ్లపాటు- రైతులకు ఎరువుల కష్టాలే. ఏ సీజన్‌లో పంట నష్టం వస్తే, అదే సీజన్ ముగిసేలోపు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ, మరుసటి సీజన్‌లోగా ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్(పంట నష్టపరిహారం)ను అందించే పద్ధతినీ ధ్వంసంచేశారు. రైతులకు సున్నా వడ్డీ పథకాన్నీ ఎత్తివేశారు. మేం క్రమం తప్పకుండా ఇస్తున్న రైతు భరోసాను ఎత్తివేసి, పీఎం కిసాన్‌తో సంబంధం లేకుండా, రైతులకు పెట్టు-బడి సహాయం కింద ఏడాదికి రూ.20వేలు, అన్నదాత సుఖీభవ పేరుతో ఇస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చి, వెన్నుపోటు- పొడిచారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు. రెండేళ్లకు కలిపి రూ.40వేలు ఇవ్వాల్సి ఉంటే ఇచ్చింది రూ.5వేలు మాత్రమే. అదికూడా సుమారు 7 లక్షల మంది రైతు కుటు-ంబాలకు ఎగ్గొట్టారు. అందుకే బాబు ష్యూరిటీ-, మోసం గ్యారంటీ-‘ అంటూ వైఎస్ జగన్ ఎండగట్టారు.

# అమాంతం బరువు తగ్గిన రోహిత్ శర్మ





భారత క్రికెట్ జట్టుకు అద్భుతమైన కెప్టెన్‌లలో రోహిత్ శర్మ ఒకరు. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు చిరస్మరణీయ విజయాలు అందించి సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా రోహిత్ శర్మ గుర్తింపు పొందాడు. టీ20, టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన హిట్‌మ్యాన్ 2027 ప్రపంచకప్ వరకు వన్డే క్రికెట్‌లో కొనసాగాలని భావిస్తున్నాడు. అనంతరం క్రికెట్ నుంచి వైదొలగాలననే ప్రణాళికలో రోహిత్ ఉన్నాడు. అతడి క్రికెట్ పక్కనపెడితే రోహిత్ శర్మ బరువు తగ్గాడనే వార్త వైరల్‌గా మారింది. ఏకంగా 20 కిలోల బరువు తగ్గాడని.. స్లిమ్ అయ్యాడని చర్చ జరుగుతోంది. కొంతకాలంగా రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌పై చర్చ జరుగుతోంది. రోహిత్ ఫిట్‌గా లేడని.. ప్రదర్శన పేలవంగా ఉందని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్ తర్వాత విరాట్, రోహిత్‌లను వన్డే జట్టు నుంచి తప్పించేందుకు బీసీసీఐ యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. 2027 ప్రపంచకప్ టోర్నీకి శుభ్‌మన్ గిల్ సారథ్యంలో జట్టు వెళ్తుందనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఫిట్‌నెస్ లేని రోహిత్ శర్మతో ఐసీసీ వన్డే ట్రోఫీ కష్టమనే అభిప్రాయం నేపథ్యంలో హిట్‌మ్యాన్ తన ఫిట్‌నెస్‌పై దృష్టి సారించారని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.2024 శ్రీలంక వన్డే సిరీస్ పూర్తి చేయడానికి ముందు రోహిత్ శర్మ తన ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాడు. రోహిత్ శర్మ తన శరీరాన్ని తిరిగి ఫిట్‌గా మార్చుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాడని తెలుస్తోంది. ఇటీవల మాజీ కోచ్ అభిషేక్ శర్మతో కలిసి బెంగళూరులోని ఎన్‌సీఏలో జరిగిన ఫిట్‌నెస్ పరీక్షలో రోహిత్ శర్మ పాల్గొని ఉత్తీర్ణు డయ్యాడు. ఇప్పుడు అతను పూర్తి ఫిట్‌నెస్‌ను తిరిగి పొందాడనే వార్త అతడి అభిమానులను సంతోష పరు స్తోంది. ఈ క్రమంలో రోహిత్ శర్మ దాదాపు 20 కిలోల బరువు తగ్గాడని తెలుస్తోంది. 95 కిలోల నుంచి 75 కిలోలకు చేరాడని సమాచారం. ఇటీవల రోహిత్ శర్మ బయట కనిపించిన వీడియో వైరల్ గా మారింది.

## సీఎస్‌కే ఛైర్మన్‌గా ఎన్ శ్రీని వాసన్

ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు చెన్నై సూపర్ కింగ్స్‌కు గుడ్ న్యూస్. మాజీ బీసీసీఐ, ఐసీసీ ప్రెసిడెంట్ ఎన్ శ్రీనివాసన్ తిరిగిన సీఎస్‌కే ఛైర్మన్‌గా నియమితులయ్యారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో పేలవ ప్రదర్శన కనబర్చిన సీఎస్‌కే.. శ్రీనివాసన్ నియామకం బూస్ట్ ఇవ్వనుంది. క్రికెట్ పరిపాలన అధ్యక్షుడిగా శ్రీనివాసన్‌కు అపారమైన అనుభవం ఉంది. అతని అనుభవం జట్టు తిరిగి పుంజుకునేలా చేయనుంది. గతేడాది డిసెంబర్‌లో సీఎస్‌కే వ్యవస్థాపక కంపెనీ అయిన ఇండియా సిమెంట్స్ తమ వ్యాపారాన్ని అల్ట్రాటెక్‌కు విక్రయించింది. దాంతో శ్రీనివాసన్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు జట్టు డైరెక్టర్ల బోర్డు నుంచి తాత్కలికంగా వైదొలిగారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీనివాసన్‌తో పాటు ఆయన కుమార్తె రూపా గురునాథ్ తిరిగి డైరెక్టర్లుగా నియామకమయ్యారు.తాజాగా 80 ఏళ్ల శ్రీనివాసన్ తిరిగిన సీఎస్‌కే ఛైర్మన్‌గా నియమితుడయ్యాడని జట్టు వర్గాలు పేర్కొన్నాయి. సీఎస్‌కే జట్టు ఏర్పాటులో శ్రీనివాసన్ కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన జట్టుగా సీఎస్‌కే నిలవడం వెనుక శ్రీనివాసన్ ఉన్నారు. ఇండియా సిమెంట్స్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు.. జట్టును ప్రత్యక్షంగా నిర్వహించకపోయినా.. పరోక్షంగా మార్గనిర్దేశం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. 2011లో బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయన.. ప్రపంచ క్రికెట్‌లోనే అత్యంత ప్రభావవంతమైన వ్యక్తుల్లో ఒకరిగా నిలిచాడు. కానీ 2013లో ఐపీఎల్ స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం కారణంగా ఆయన పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఫలితంగా సీఎస్‌కే రెండేళ్ల పాటు నిషేధం ఎదుర్కొంది.




# నేరుగా సెమీఫైనల్‌కు అరియానా సబలెంకా



యూఎస్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ నుంచి మార్కెటా వొంద్రోసోవా మోకాలి గాయం కారణంగా తప్పుకోవడంతో డిఫెండింగ్ ఛాంపియన్ అరియానా సబలెంకా నేరుగా సెమీఫైనల్‌కు చేరుకుంది. సెమీఫైనల్‌లో ఆమె జెస్సికా పెగులాతో తలపడనుంది.ప్రపంచ నంబర్-1, డిఫెండింగ్ ఛాంపియన్ అరియానా సబలెంకా ఒక్క పాయింట్ కూడా సాధించకుండానే యూఎస్ ఓపెన్ సెమీఫైనల్‌కు చేరుకుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో సబలెంకా ప్రత్యర్థి మార్కెటా వొంద్రోసోవా మోకాలి గాయం కారణంగా మ్యాచ్ నుంచి వైదొలిగింది. సబలెంకా తన యూఎస్ ఓపెన్ టైటిల్‌ను నిలుపుకోవడానికి కొన్ని అడుగుల దూరంలో ఉంది. సెమీఫైనల్లో ఆమె జెస్సికా పెగులాతో తలపడనుంది. గత ఏడాది ఫైనల్‌లో సబలెంకా.. పెగులాను స్ట్రెయిట్ సెట్లలో ఓడించింది.గాయం కారణంగా మ్యాచ్ నుంచి తప్పుకోవడంపై మార్కెటా వొంద్రోసోవా చాలా బాధపడింది. "మోకాలి గాయం కారణంగా క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ నుండి తప్పుకుంటున్నానని ప్రకటించడానికి బాధపడుతున్నాను. నేను కోర్టులోకి వెళ్లడానికి చాలా ప్రయత్నించాను, కానీ వార్మప్‌లో నా మోకాలిలో మళ్లీ నొప్పి వచ్చింది." అని ఆమె తన బాధను వ్యక్తం చేసింది. ద్యుడిని సంప్రదించిన తర్వాత గాయాన్ని మరింత పెంచుకునే రిస్క్ తీసుకోకూడదని నేను నిర్ణయించుకున్నాను. ఈ టోర్నమెంట్‌లో నాకు లభించిన మద్దతుకు నేను కృతజ్ఞురాలిని. ఈ మ్యాచ్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నేను క్షమాపణలు చెబుతున్నాను. నేను న్యూయార్క్‌లో చాలా మంచి సమయం గడిపాను. వచ్చే ఏడాది తిరిగి రావడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను." అని మార్కెటా వొంద్రోసోవా తెలిపింది.అరియానా సబలెంకా తన ప్రత్యర్థి గురించి ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఒక సందేశాన్ని పోస్ట్ చేసింది. "నాకు మార్కెటా పట్ల చాలా బాధగా ఉంది. ఆమె చాలా బాధలను అనుభవించింది. ఆమె అద్భుతమైన టెన్నిస్ ఆడుతోంది. దీనివల్ల ఆమె ఎంత బాధపడి ఉంటుందో నాకు తెలుసు. మార్కెటా, జాగ్రత్తగా ఉండు. నువ్వు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను" అని ఆమె రాసింది. జెస్సికా పెగులా క్వార్టర్ ఫైనల్లో బార్బోరా క్రెజికోవాను 6-3, 6-3 తేడాతో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్ 1 గంట 26 నిమిషాలు సాగింది. గత ఏడాది రన్నరప్‌గా నిలిచిన జెస్సికా పెగులా ప్రస్తుతం నాలుగో సీడ్‌లో ఉంది. 31 ఏళ్ల జెస్సికా పెగులా, ఓపెన్ ఎరాలో 30 ఏళ్ల తర్వాత తన మొదటి రెండు గ్రాండ్ స్లామ్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న రెండో క్రీడాకారిణిగా నిలిచింది. అంతకుముందు 2013లో ఫ్లావియా పెనెట్టా 31 ఏళ్ల వయస్సులో ఈ ఘనత సాధించింది.

# బిగ్‌బాష్ లీగ్‌లోకి అశ్విన్ ఎంట్రీ



భారత క్రికెట్?లో ఇప్పటివరకు ఎంతోమంది లెజెండరీ ప్లేయర్స్ వేర్వేరు ఫార్మాట్లలో తమ ముద్ర వేశారు. కానీ ఐపీఎల్?కి గుడ్‌బై చెప్పిన కొద్ది రోజుల్లోనే మరో అంతర్జాతీయ లీగ్?లో అడుగుపెట్టే అవకాశాలు వస్తే ఎలా ఉంటుంది? ఇదే ఇప్పుడు క్రికెట్ అభిమానుల్లో హాట్ టాపిక్ అయింది. రవిచంద్రన్ అశ్విన్ లాంటి లెజెండరీ బౌలర్ ఐపీఎల్? తర్వాత, భారీ క్రేజ్?తో కొనసాగుతున్న ఒక విదేశీ లీగ్?లో ఆడవచ్చని సమాచారం బయటకు రావడంతో ఆసక్తి మరింత పెరిగింది. ఒకవేళ ఇది నిజమైతే ఇండియన్ క్రికెట్ చరిత్రలో కొత్త కొత్త ట్రెండ్ ప్రారంభం అయినట్లే! ఇది అభిమానుల్లో ఆసక్తి, ఆత్రుతను పెంచుతోంది. అశ్విన్ పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది అతని మ్యాజికల్ ఆఫ్ స్పిన్. టెస్ట్ క్రికెట్?తోపాటు, ఐపీఎల్?లోనూ తన ప్రతిభను నిరూపించుకున్న ఈ ఆటగాడు ఎప్పుడూ సరికొత్త ట్రిక్స్?తో ప్రత్యర్థులను కంగారు పెడతాడు. అశ్విన్ 2011 వరల్డ్ కప్ టీమ్?లో కూడా ఉన్నాడు. తరువాతి దశల్లో భారత క్రికెట్?లో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఐపీఎల్?లో చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తరఫున తన ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో తన అద్భుత ప్రదర్శనతో ఆయా జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 38 ఏళ్ల వయసులో కూడా క్రికెట్ పట్ల చూపుతున్న ప్యాషన్ నిజంగా ప్రేరణాత్మకం. క్రికెట్ వరల్డ్?లో ఐపీఎల్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న టోర్నీ 'బిగ్?బాష్ లీగ్'. క్రికెట్ ఆస్ట్రేలియా ఈ లీగ్?ను ప్రతీ ఏడాది డిసెంబర్–జనవరిలో నిర్వహిస్తుంది. సాధారణంగా భారత ఆటగాళ్లు విదేశీ లీగుల్లో ఆడటానికి అనుమతి లేదు. అలా ఆడాలి అనుకుంటే పూర్తిస్థాయిలో ఇండియన్ క్రికెట్?కు దూరం కావల్సిందే. బీసీసీఐ కి సంబంధించిన ఎలాంటి లీగ్స్, టోర్నీలలో ఆడటానికి వీలుండదు. అయితే అశ్విన్ ఇటీవల ఐపీఎల్ కు రిటైర్మెంట్ ఇచ్చాడు. దీంతో అతనికి ఫారిన్ లీగుల్లో ఆడేందుకు అవకాశం ఉంది. ఈ క్రమంలోనే ఫారిన్ లీగ్? ఫ్రాంచైజీల నుంచి అశ్విన్?కు ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. రీసెంట్?గా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ ఇప్పటికే అశ్విన్?తో సంప్రదింపులు జరిపారని వార్తలు వచ్చాయి. ఆయన మాట్లాడుతూ "అశ్విన్ లాంటి ఛాంపియన్ ఆటగాడు మా బిగ్?బాష్ లీగ్ కి వస్తే ఆస్ట్రేలియా క్రికెట్?కు లాభం" అని అన్నారు. అతడి అనుభవం, ప్రఖ్యాతి బీబీఎల్? స్థాయి పెంచుతుందని నమ్ముతున్నారు. కానీ సమస్య ఏమిటంటే, ఇప్పటికే ఎక్కువ జట్లు తమ బడ్జెట్?ను పూర్తిస్థాయిలో వినియోగించాయి. అందువల్ల ప్రత్యేక కాంట్రాక్టులు, స్పాన్సర్ ఆధారిత డీల్స్ ద్వారా అశ్విన్?ను తీసుకోవాలని బోర్డు ప్రయత్నిస్తోంది. ఆటగాడిగా మాత్రమే కాకుండా కోచ్?గా, క్రికెట్ అనాలిస్ట్?గా కూడా అశ్విన్ తన భవిష్యత్?ను నిర్మించుకోవాలని అనుకుంటున్నాడు. ఇప్పటికే తన పాడ్‌కాస్ట్?ల ద్వారా అభిమానులతో నేరుగా కనెక్ట్ అవుతూ ఉన్నాడు. బీబీఎల్ లాంటి లీగ్?లో ఆడటం ద్వారా కోచింగ్?లోనూ కొత్త విషయాలు నేర్చుకోవచ్చని, మీడియా రోల్స్ లో కూడా అవకాశాలు వెతుక్కోవచ్చని భావిస్తున్నాడు. ఇది కేవలం ఒక లీగ్?లో ఆడటమే కాకుండా, భవిష్యత్తులో క్రికెట్?లోనే ఓ రోల్ సంపాదించుకోవచ్చు! ఇప్పుడు అభిమానుల మదిలో ఉన్న ప్రధాన ప్రశ్న, అశ్విన్ బీబీఎల్?లో ఏ జట్టు తరఫున ఆడతాడు? మెల్బోర్న్ స్టార్స్ లేదా రెనిగేడ్స్ జట్లు అశ్విన్?ను తీసుకోవచ్చని చెబుతున్నారు. ఇది జరిగితే బీబీఎల్?కు దక్షిణాసియా మార్కెట్?లో మంచి రెస్పాన్స్ ఉంటుంది. అతని అడుగులు ఇతర భారత ఆటగాళ్లకు కూడా మార్గం చూపే అవకాశం ఉంది. ఐపీఎల్ తర్వాత కెరీర్ కొనసాగించాలనుకునే వారికి ఇది ప్రేరణగా నిలుస్తుంది. మొత్తంగా చూస్తే, అశ్విన్ బీబీఎల్?లో అడుగు పెడతాడా లేదా అనేది ఇంకా క్లారిటీ రాలేదు. కానీ ఆయన పేరు వినిపించడం కూడా లీగ్?కు కొత్త ఊపు తీసుకువచ్చింది. ఇది ఒక ఆటగాడి వ్యక్తిగత ప్రయాణం మాత్రమే కాదు, భారత క్రికెట్ భవిష్యత్తులో ఒక కొత్త ట్రెండ్ కూడా కావచ్చు. అశ్విన్ అడుగులు ఇతర ఇండియన్ స్టార్లకు దారి చూపవచ్చు. మరి అతని నిర్ణయం ఎలా ఉంటుందో చూడాలి.

# సంబరాల్లో విషాదంపై విరాట్ కోహ్లీ ఎమోషనల్ పోస్ట్



క్రికెట్ ఆటకు భారతదేశంలో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ మరెక్కడా లేదని చెప్పవచ్చు! ముఖ్యంగా యువతరం ఎంతో ఇష్టపడే క్రికెట్, జీవితంలో ఒక ఏమోషన్?గా మారిపోయింది. IPLతో అభిమానం మరింత పెరిగింది. ముఖ్యంగా ఎన్నో ఏళ్ల ఎదురుచూపుల తర్వాత ఒక ఫ్రాంచైజీ ట్రోఫీ గెలిస్తే అది మరింత ప్రత్యేకంగా ఉంటుంది. అలాంటి సందర్భం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు 2024లో వచ్చింది. కానీ ఆ విజయ సంబరాలు విషాదంలో ముగిసాయి. కోట్ల మంది ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోతుంటే, చరిత్రలో నిలిచిపోయేలా ఒక దుర్ఘటన చోటుచేసుకుంది. ఇక ఆ ఘటనపై విరాట్ కోహ్లీ తాజాగా ఒక వివరణ ఇవ్వడం వైరల్ అవుతోంది. 2024 జూన్ 4న బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ తొలి ఐపీఎల్ ట్రోఫీ విజయోత్సవం జరిగింది. దాదాపు 2.5 లక్షల మంది అభిమానులు ఒకేచోట గుమికూడారు. ఆనందం, కేరింతలు, పాటలు అన్నీ నడుస్తున్న వేళ ఒక్కసారిగా నియంత్రణ తప్పింది. జనసంద్రంలో గందరగోళం ఏర్పడి తొక్కిసలాట జరిగింది. ఆ క్షణాల్లోనే 11 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయపడ్డారు. ఒక టీమ్ సెలబ్రేషన్స్?తో పండుగ కావాల్సిన సందర్భం విషాద వాతావరణం సృష్టించింది. ఆ రోజు జరిగిన దుర్ఘటనపై విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. నివేదికల ప్రకారం, సరైన అనుమతులు లేకుండా భారీగా ప్రజలను ఆహ్వానించడం, తగిన సెక్యూరిటీ లేకపోవడం ప్రధాన కారణాలుగా తేలింది. సోషల్ మీడియా ద్వారా ఆర్సీబీ విస్తృతంగా ఫ్యాన్స్‌కి ఆహ్వానం పంపినందు వల్లనే జనాలు అధికంగా వచ్చారని అధికారులు చెప్పారు. పోలీసులు కూడా తక్కువ సంఖ్యలో ఉండటం వల్ల గుమికూడిన జనాన్ని కంట్రోల్ చేయలేకపోయారని అంగీకరించారు. ఫలితంగా ఫ్రాంచైజీనే బాధ్యత వహించాలని విమర్శలు వచ్చాయి. ఆర్సీబీలో ప్రధాన ఆటగాడిగా ఉన్న విరాట్ కోహ్లీ, ఆ ఉత్సవాల్లో ముఖ్య పాత్ర పోషించాడు. కానీ ఈ ఘటన తర్వాత ఆయన మనసు బరువెక్కింది. "మన ఫ్రాంచైజీ చరిత్రలో అత్యంత సంతోషకరమైన రోజు విషాదంగా మారింది. ఆ రోజు జీవితంలో మరచిపోలేని బాధ" అని అన్నారు. "ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల కోసం నేను ప్రార్థిస్తున్నాను. వారి నష్టం ఇప్పుడు మన జట్టు కథలో భాగం. ఇక నుంచి జాగ్రత్త, గౌరవం, బాధ్యతతో ముందుకు వెళ్తాం" అని కోహ్లీ అన్న మాటలు అభిమానుల హృదయాలను కదిలించాయి.



# మళ్లీ నటించాలనే ఉంది

## గోవా బ్యూటీ ఇలియానా

గోవా బ్యూటీ- ఇలియానా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ నటి ఆ తర్వాత రాఖీ, పోకిరి, జల్సా వంటి సూపర్‌హిట్‌లను అందుకోవడమే కాకుండా స్టార్ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఒకప్పుడు స్టార్ నటిగా రూల్ చేసిన ఈ భామ ప్రస్తుతం సినిమాలు మానేసి ఫ్యామిలీతో సమయం గడుపుతున్న విషయం తెలిసిందే. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తిని వివాహం చేసుకున్న ఇలియానా ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. అయితే గత కొన్ని రోజులుగా ఫ్యామిలీతోనే గడుపుతున్న ఈ భామ.. తాజాగా మళ్లీ సినిమాలు చేయబోతున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం తాను తన ఇద్దరు కొడుకుల సంరక్షణలో బిజీగా ఉన్నానని, అందుకే సినిమాలకు విరామం తీసుకున్నానని ఇలియానా చెప్పింది. అలాగే అభిమానులు నన్ను ఎంతగా మిస్ అవుతున్నారో నాకు తెలుసు. నటన అంటే నాకెంతో ఇష్టం. తెరపై కనిపించడం, విభిన్నమైన పాత్రలు పోషించడం, సెట్‌లో ఉండే సందడి... ఇవన్నీ నాకు చాలా ఇష్టం. నా కెరీర్‌లో ఎంతోమంది గొప్ప వారితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం అని ఇలియానా అన్నారు. అయితే పిల్లల బాధ్యతకు తాను మొదటి ప్రాధాన్యం ఇస్తున్నానని, అందుకే కొద్ది రోజులు ఆగి మళ్లీ వస్తానని ఆమె తెలిపారు. తిరిగి వచ్చే ముందు మానసికంగా, శారీరకంగా సిద్ధం కావడానికి కొంత సమయం పడుతుంది. ఏ పని చేసినా దానికి పూర్తిగా న్యాయం చేయాలనుకుంటాను అని ఆమె ఇలియానా తెలిపారు.




# వస్తాను.. ఎలా అన్నది చెప్పను

## మంత్రి నిమ్మల కూతురు పెళ్లికి ఆహ్వానంపై బాలకృష్ణ

త్వరలో ఏపీలో మంత్రి, పాలకొల్లు శాసన సభ్యుడు నిమ్మల రామనాయడు కుమార్తె వివాహం జరగనుంది. ఈ క్రమంలో ఆయన నందమూరి బాలకృష్ణను వివాహానికి ఆహ్వానించారు. దీంతో ఆయన ఆసక్తికరంగా స్పందించారు. వస్తానని ఎలా వస్తానో చెప్పనని తెలిపారు. ఈ విషయాన్ని రామానాయుడు సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ఈ మేరకు బాలకృష్ణను ఆహ్వానిస్తున్న వీడియో సైతం షేర్ చేశారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో హిందూపురం ఎమ్మెల్యే, సినీ హీరో బాలకృష్ణ గారు ను కలిసి పాలకొల్లులో ఈనెల 24వ తేదీన జరగబోయే నా కుమార్తె శ్రీజ వివాహ శుభలేఖ అందజేసి రమ్మని ఆహ్వానించగా వస్తానని ఎలా వస్తానో చెప్పనని తెలిపారు. మరియు ప్రముఖ చిత్ర దర్శకుడు బోయపాటి శ్రీను గారు ను కూడా రమ్మని ఆహ్వానించడం జరిగింది అని రామానాయుడు పేర్కొన్నారు.

# ప్రపంచానికి కెన్యా ప్రకృతి దృశ్యాలు

## రాజమౌళి సినిమాపై ఆ దేశ మంత్రి వ్యాఖ్య



మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఎస్ఎస్ఎంబి29' (వర్కింగ్ -టైటిల్). భారీ బడ్జెట్‌తో ఈ సినిమా రూపొందు తున్న సంగతి తెలిసిందే. అదే స్థాయిలో విడుదల చేసేందుకు రాజమౌళి ప్లాన్ చేశారు. కెన్యాలో షూటింగ్ చేస్తున్న సంద ర్భంగా.. ఆ దేశ మంత్రి ముసాలియా ముదావాదిని మూవీ టీమ్ మర్యాదపూర్వకంగా కలిసింది. భేటీ అనంతరం ముఖ్యాంశాలను సోషల్ మీడియాలో అక్కడి మంత్రి పోస్టు చేశారు. రెండు దశాబ్దాలుగా రాజమౌళి సినీ ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. చాలా శక్తిమంతమైన కథనాలను, విజువల్స్‌ను, లోతైన సాంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడంలో ఆయన ఎంతో ప్రసిద్ధి చెందారు. తూర్పు ఆఫ్రికా అంతటా పర్యటించిన అనంతరం 120 మందితో కూడిన రాజమౌళి టీమ్ కెన్యాను ఎంచుకుంది. మసాయి మరా మైదానాల నుంచి మొదలు సుందరమైన నైవాషా, ఐకానిక్ అంబోసెలి వంటి ప్రాంతాలు ఆసియాలోనే అతిపెద్ద చలనచిత్రంగా తెరకెక్కుతున్న మూవీలో భాగం కాబోతున్నాయి. 120 దేశాల్లో ఈ మూవీని విడుదల చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 100 కోట్ల మందికిపైనే చేరువయ్యే అవకాశం ఉంది. కెన్యాలో షూటింగ్ చేయడం ఒకమైలురాయిగా నిలిచిపోతుంది. ప్రపంచ వేదికపై మా దేశ అందాలను, ఆతిథ్యాన్ని, సుందర దృశ్యాలను చూపడంలో ఈ సినిమా శక్తిమంతంగా పనిచేయనుంది. ఎస్ఎస్ఎంబీ 29 చిత్రంతో కెన్యా తన చరిత్రను ప్రపంచంతో పంచుకోవడానికి సిద్ధంగా ఉంది. ఈ విషయంలో గర్వంగా ఉంది అని ముసాలియా ముదావాది పేర్కొన్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు-, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నట్లు- ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకూ చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఈ చిత్రంతో ఆవిష్కరించనున్నారని రచయిత విజయేంద్రప్రసాద్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

# గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో నిశాంఛి

బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం 'నిశాంఛి' జార్ పిక్చర్స్ బ్యానర్‌పై అజయ్ రాయ్, రంజన్ సింగ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో ఆయిశ్వర్య్ థాకరే హీరోగా బాలీవుడ్‌కి పరిచయం అవుతుండగా, వేదిక పింటో, మోనికా పన్వార్, మహమ్మద్ జీషన్ అయ్యూబ్ , కుముద్ మిశ్రా(ఔషపష ఃరసశ) కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమా సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి -ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. గ్యాంగ్‌స్టర్ కథాంశంతో రాబోతున్న ఈ సినిమా -ట్రైలర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.




# అనుకున్న సన్నివేశాలు మిస్ అయ్యాం

## హరిహరవీరమల్లుపై దర్శకుడు క్రిష్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పాన్-ఇండియా సినిమాగా వచ్చిన హరి హర వీర మల్లు బాక్సాఫీస్ వద్ద అనుకున్నంతగా కలెక్షన్లను రాబట్టలేక పోయింది. కేవలం కలెక్షన్స్ పరంగా మాత్రమే కాకుండా కంటెంట్ కూడా ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం రీచ్ కాలేదని టాక్. ఈ సినిమాకు మొదట దర్శకుడిగా ఉన్న క్రిష్ జాగర్లమూడి సినిమా మధ్యలో తప్పుకోవడంతో, తర్వాత సినిమా దర్శక బాధ్యతలు జ్యోతి కృష్ణకి చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా ఘాటి సినిమా ప్రమోషన్స్ సందర్భంగా దర్శకుడు క్రిష్ హరి హర వీర మల్లులోని కొన్ని కీలక విషయాలను బయటపెట్టాడు. ఆయన చెప్పినదాని ప్రకారం.. తాను తెరకెక్కించిన ఎక్కువ సన్నివేశాలు ఢిల్లీ దర్బార్ నేపథ్యంలోనే జరుగుతాయి. అందుకోసం అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రత్యేకంగా ఒక అద్భుతమైన సెట్ వేసి వాటిని తీశాం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఒక ఛాండెలియర్‌పై జరిగే ఫైట్ సీక్వెన్స్ లో అద్భుతంగా యాక్ట్ చేశారు. కానీ, ఈ ఎపిసోడ్ కథ ఢిల్లీకి వెళ్లిన తర్వాత వస్తుంది. ఇందుకు సంబంధించి దాదాపు 40 నిమిషాల ఫుటేజ్ సెకండ్ పార్ట్ కోసం ఉంచామని తెలిపారు.అలాగే పవన్ కళ్యాణ్ స్వయంగా ఫైట్స్‌లో పాల్గొని అద్భుతంగా పని చేశారన్నారు. ఆయన ఔరంగజేబ్ దర్బార్‌కి వెళ్లి సూటిగా సవాల్ చేస్తారని, మొఘల్ చక్రవర్తి కోసం ప్రత్యేకంగా చేసిన సింహాసనంపై కూర్చొని, అక్కడి నుండి కోహినూర్ వజ్రం దొంగిలించే సన్నివేశం ఉందంటూ సినిమా విశేషాలను రివీల్ చేశారు. ఇలాంటి ఎన్నో మంచి సన్నివేశాల ఫుటేజ్ ఇంకా ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉందని ఆయన అన్నారు. నేను పవన్ కళ్యాణ్ పై నా ప్రేమను ఈ సినిమాతో చూపించాను అని క్రిష్ వెల్లడించారు.



# సుదీప్....మార్క్ సినిమా టైటిల్ గ్లింప్స్ విడుదల

కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ నటిస్తున్న 47వ చిత్రానికి 'మార్క్' టైటిల్ ఖరారు చేశారు. సినిమా -టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. 'మార్క్' చిత్రాన్ని టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్యజ్యోతి ఫిలింస్, కిచ్చా క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సెంథిల్, త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. భారీ యాక్షన్ డ్రామా కథతో దర్శకుడు విజయ్ కార్తికేయా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 'మార్క్' సినిమా ఈ క్రిస్మస్ పండగకు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.మార్క్' సినిమా -టైటిల్ గ్లింప్స్ పవర్ ఫుల్ గా ఉండి ఆకట్టుకుంటోంది. మ్యాడ్, ఆటిట్యూడ్, రూత్ లెస్, కింగ్...అంటూ మార్క్ పేరులోని అక్షరాలకు డెఫనేషన్ ఇచ్చారు. ఈ గ్లింప్స్ లో అజయ్ మార్కండేయ పాత్రలో కిచ్చా సుదీప్ ను ఇం-టె-న్స్ లుక్ లో పరిచయం చేశారు. ఆయన క్యారెక్టర్ పేరుతోనే -టైటిల్ 'మార్క్' ఉండబోతోంది. ఈ గ్లింప్స్ కు అజనీష్ లోకనాథ్ అందించిన బీజీఎం ఆకర్షణగా నిలుస్తోంది. కిచ్చా సుదీప్ కెరీర్ లో బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్ -టైనర్ గా రూపొందుతున్న 'మార్క్' సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.



EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685